

# ఎల్లో సింగం
YELLOW SINGAM




డిజిటల్ న్యూస్ పేపర్ || ఎడిటర్ సూర్యచౌదరి

సంపుటి: 1 | సంచిక: 231 | పేజీలు 14 | వెల 4/- | శుక్రవారం 1 ఆగష్టు 2025


# రేపే 'అన్నదాత సుఖీభవ'

- 46,85,838 మంది రైతులకు పథకంతో లబ్ధి
- మొదటివిడతలో ఒక్కో రైతుకు రూ.5,000
- రూ.2,342.92 కోట్ల నిధుల కేటాయింపు
- కేంద్రం ఇచ్చే రూ.2 వేలతో కలిపి మొత్తం రూ.7 వేలు జమ
- ప్రకాశం జిల్లా దర్శిలో ప్రారంభించనున్న సీఎం చంద్రబాబు
- ఒకరోజు ముందే 'మనమిత్ర' ద్వారా లబ్ధిదారులకు సందేశం
- రైతు కోసం పని చేయడం భారం కాదు... బాధ్యత!
- గ్రామస్థాయి నుంచి పథకం వేడుకలా జరగాలి
- ప్రజల విశ్వాసానికి నిలువు దిక్కుగా 'అన్నదాత సుఖీభవ'
- సాగునీటి ఎద్దడి, ఎరువుల కొరత రానివ్వకండి
- జిల్లా కలెక్టర్లకు, అధికారులకు సీఎం ఆదేశం
- సందేహాల నివృత్తికి టోల్ ఫ్రీ నెంబర్ 155251

రైతుకు భరోసా మాటకే కాదు, కార్యానికీ నిదర్శనంగా 'అన్నదాత సుఖీభవ' పథకం ఆగస్ట్ 2న ప్రారంభం కానుంది. ప్రకాశం జిల్లా దర్శిలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈ పథకాన్ని ప్రారంభించనున్నారు. తొలి విడతగా రాష్ట్రంలోని 46.85 లక్షల మంది రైతుల ఖాతాల్లోకి రూ.5,000 చొప్పున మొత్తం రూ.2,342 కోట్ల నిధులు నేరుగా జమ చేయనున్నారు. కేంద్రం ఇచ్చే రూ.2,000తో కలిపి ఒక్కో రైతుకు రూ.7,000 మద్దతు అందనుంది.




## ప్రతీ నీటి బొట్టు సద్వినియోగం కావాలి

- ఒక్క బొట్టు నీటికీ విలువ ఉన్న రోజులివి!"
- వృథా నీటిని సమృద్ధిగా మార్చే సర్కారు వ్యూహం"
- నీటి చుక్కనూ నిఖార్సైన ఉపయోగానికి!"
- నది ప్రవాహం... పంటల పునాది!
- రాష్ట్రంలో 882 టీఎంసీల నీటి నిల్వలు
- రాయలసీమ రిజర్వాయర్లకు ప్రత్యేక ప్రాధాన్యం
- 31న కుప్పం బ్రాంచ్ కెనాల్ కు హంద్రీనీవా నీళ్లు
- ప్రతి రోజు 4 టీఎంసీల నీటిని తరలించే యత్నాలు
- ప్రాజెక్టుల్లో నీటి నిల్వలపై సీఎం చంద్రబాబు సమీక్ష

# ప్రకృతి @ అమరావతి

- అమరావతి ఇన్ నేచర్ కాన్సెప్ట్
- భవిష్యత్ నగరానికి హరిత ప్రాణం
- ఏడు ఋతువులకు ఏడు రంగులు
- దేశీయ వృక్షాలు.. ఔషధ మొక్కలతో ఆరోగ్య నగరం
- సింగపూర్ తరహా గృహనిర్మాణం.. బిడదారి మోడల్
- సింగపూర్ బిడదారి హౌసింగ్ ప్రాజెక్టు తరహాలో అమరావతిలో గృహనిర్మాణం
- అమరావతి బ్యూటిఫికేషన్, గ్రీన్-బ్లూ మాస్టర్ ప్లాన్‌పై సీఎం చంద్రబాబు సమీక్ష



# ఐదేళ్లలో రూ.45వేల కోట్ల పెట్టుబడులు!



- సీఎం చంద్రబాబు నేతృత్వంలో సింగపూర్ పర్యటన విజయవంతం
- ఏపీ వైపు సింగపూర్ భారీ పెట్టుబడుల ప్రవాహం!
- బాబు బాటలో సింగపూర్ నుంచి పెట్టుబడుల వరాలు
- ఏపీకి ఆర్థిక బలంతో పరవళ్లు
- చంద్రబాబు పోయిన దారి... పెట్టుబడుల పంట
- గత పదేళ్లలో వచ్చిన పెట్టుబడులకంటే 14నెలల్లో వచ్చిందే ఎక్కువ
- విలేకరుల సమావేశంలో రాష్ట్ర విద్య, ఐటి, శాఖల మంత్రి నారా లోకేష్


యెల్లో సింగం ప్రింట్ మీడియా మరియు ఎలక్ట్రానిక్ మీడియా

మేము నియామకం చేస్తున్నాము

వీడియో ఎడిటర్ కావలెను

ఆసక్తి కలవారు : మీ resume ను కింద ఉన్న వాట్సాప్ నెంబర్ కి సెండ్ చేయండి




Contact Us 99490 93032 యెల్లో సింగం ప్రింట్ మీడియా


ఎల్లో సింగం ఆధ్వర్యంలో

## యువతకు భవిత... మత్తుకు చెక్



# రేపే 'అన్నదాత సుఖీభవ'

- 46,85,838 మంది రైతులకు పథకంతో లబ్ధి
- మొదటివిడతలో ఒక్కో రైతుకు రూ.5,000
- రూ.2,342.92 కోట్ల నిధుల కేటాయింపు
- కేంద్రం ఇచ్చే రూ.2 వేలతో కలిపి మొత్తం రూ.7 వేలు జమ
- ప్రకాశం జిల్లా దర్శిలో ప్రారంభించనున్న సీఎం చంద్రబాబు
- ఒకరోజు ముందే 'మనమిత్ర' ద్వారా లబ్ధిదారులకు సందేశం
- రైతు కోసం పని చేయడం భారం కాదు... బాధ్యత!
- గ్రామస్థాయి నుంచి పథకం వేడుకలా జరగాలి
- ప్రజల విశ్వాసానికి నిలువు దిక్కుగా 'అన్నదాత సుఖీభవ'
- సాగునీటి ఎద్దడి, ఎరువుల కొరత రానివ్వకండి
- జిల్లా కలెక్టర్లకు, అధికారులకు సీఎం ఆదేశం
- సందేహాల నివృత్తికి టోల్ ఫ్రీ నెంబర్ 155251



**అమరావతి, జూలై 31(ఎల్లో సింగం):** కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ హామీల అమలులో భాగంగా 'అన్నదాత సుఖీభవ' పథకాన్ని ఆగస్ట్ 2న అమలు చేయాలని నిర్ణయించింది. ప్రకాశం జిల్లా దర్శి మండలం వీరాయపాలెంలో ఈ పథకాన్ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రారంభించనున్నారు. దీంతో రాష్ట్రంలోని 46,85,838 మంది రైతులు లబ్ధి పొందుతారు. మొదటి విడతలో రాష్ట్ర వాటాగా ఒక్కో రైతుకు రూ.5,000 చొప్పున మొత్తం రూ.2,342.92 కోట్ల నిధుల్ని వారి ఖాతాలో ప్రభుత్వం నేరుగా జమ చేయనుంది.

### రైతులకు సాయం భారం కాదు... బాధ్యత

'అన్నదాత సుఖీభవ' అమలు సన్నద్ధతపై గురువారం సచివాలయంలో ఆర్థిక, రెవెన్యూ, జలవనరులు, వ్యవసాయ శాఖల ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షలో పాల్గొన్న జిల్లా కలెక్టర్లకు ముఖ్యమంత్రి పలు ఆదేశాలు జారీ చేశారు. అర్హులైన ప్రతీ రైతుకూ అన్నదాత సుఖీభవ అందాలని, రైతులకు చేయూతనివ్వడం భారం కాదు.. బాధ్యతగా గుర్తు పెట్టుకోవాలని ముఖ్యమంత్రి సూచించారు. రైతులకు నిధులే కాదు.. నీళ్లూ ఇస్తున్నామని చెప్పారు.

### ప్రజల విశ్వసాన్ని నిలబెట్టుకున్నాం

2న 'అన్నదాత సుఖీభవ' పథకం అమలు కార్యక్రమం పండుగ వాతావరణంలో జరగాలి. గ్రామ సచివాలయం నుంచి పంచాయతీలు, మండల కేంద్రాలు, నియోజకవర్గ కేంద్రాల స్థాయిలో ఈ కార్యక్రమం నిర్వహించాలి. గత ప్రభుత్వం అన్ని వ్యవస్థలను చిన్నాభిన్నం చేసింది. నాడు ఆర్థిక విధ్వంసం జరిగింది. ప్రతీ వ్యవస్థను పునర్నిర్మిస్తున్నాం. ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు ప్రయత్నిస్తున్నాం. రైతులకు హామీ ఇచ్చినట్టుగానే 'అన్నదాత సుఖీభవ'ను అమలు చేసి చూపించాం. పథకాలు అమలు చేస్తూ ప్రజల విశ్వసాన్ని నిలబెట్టుకున్నాం. చేసిన మంచిని ప్రజలకు చెప్పాలి. రాజకీయ నేతలు పాలసీలు మాత్రమే తయారు చేస్తారు... వాటిని అమలు చేసేది అధికారులే. వ్యవస్థలో అందరూ జావాబుదారీతనంతో వ్యవహరించాలి. అన్నదాత సుఖీభవ అందుకునే రైతులకు సెల్ ఫోన్లకు ఒకరోజు ముందే 'మనమిత్ర' ద్వారా సందేశాలు వెళ్లాలి. రైతులు తమ ఖాతాలను యాక్టివేట్ చేసుకునేలా వారికి అవగాహన కల్పించండి.' అని ముఖ్యమంత్రి అన్నారు.

వ్యవసాయ ఎగుమతులపై అమెరికా సుంకాల ప్రభావం

'ప్రభుత్వం అమలు చేసిన పథకాలు, కార్యక్రమాలను ప్రజలకు వివరించాలి. బొప్పాయి ధర తగ్గిందని కథనాలు వస్తున్నాయి... వాటిపైనా సమీక్ష చేసి రైతులకు న్యాయం చేయాలి. ఎరువుల విషయంలో కలెక్టర్లు బాధ్యతగా వ్యవహరించాలి... ఎక్కడా కొరత రానీయొద్దు. శ్రీశైలం ప్రాజెక్టుకు ఎగువ నుంచి వరద కొనసాగుతోంది. గండికోట, బ్రహ్మంసాగర్, సోమశిల, కండలేరు ప్రాజెక్టులను వందశాతం నీటితో నింపాలి. రిజర్వాయర్లలో ఎంత నీరు ఉందనే సమాచారం ఉండాలి. నీటి నిర్వహణను పకడ్బందీగా అమలు చేయాలి. భారత్‌పై అమెరికా 25 శాతం సుంకాలు విధించింది. వ్యవసాయ ఉత్పత్తుల ఎగుమతుల్ని దృష్టిలో పెట్టుకుని ముందు జాగ్రత్తలు తీసుకోవాలి. అన్నదాత సుఖీభవ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు, ఎంపీలు పాల్గొనాలి. ఇప్పటి వరకు రైతులకు ప్రభుత్వం అందించిన సాయం, ఇతర వివరాలతో కరపత్రం రూపొందించి క్షేత్రస్థాయిలో ఇవ్వాలి' అని ముఖ్యమంత్రి కలెక్టర్లకు సూచించారు.

### ఒక్కో రైతుకు మొత్తం రూ.7,000 జమ

ఒక్కో రైతు కుటుంబానికి కేంద్రం సాయంతో కలిపి ఏడాదికి రూ.20,000 చొప్పున అందిస్తామన్న కూటమి హామీని 'అన్నదాత సుఖీభవ', 'పీఎం కిసాన్' అమలుతో నెరవేర్చినట్టయ్యింది. ఏడాదికి కేంద్రం ఇచ్చే రూ.6,000 సాయంతో కలిపి రాష్ట్ర ప్రభుత్వం మరో రూ.14,000 ఇవ్వనుంది. మొదటి, రెండో విడత రూ.5 వేల చొప్పున, అలాగే మూడో విడత రూ.4 వేలు రాష్ట్ర ప్రభుత్వం అందించనుంది. ఈ రూ.14 వేలను 3 విడతలుగా అందించాలని గతంలోనే నిర్ణయించారు. కేంద్రం మొదటివిడతగా రూ.2,000 చొప్పున రూ.831.51 కోట్లు రైతులకు సాయం చేయనుంది. దీంతో 2న కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాలు కలిపి ఒక్కో రైతుకు రూ.7,000 జమ చేసినట్టు అవుతుంది. మరోవైపు 'అన్నదాత సుఖీభవ'కు సంబంధించి 59,750 గ్రీవెన్సులు నమోదుకాగా... వాటిలో 58,464 దరఖాస్తులను పరిష్కరించారు. ఈ పథకంపై సందేహాలను నివృత్తి చేసేందుకు 155251 టోల్ ఫ్రీ నెంబర్‌ను అందుబాటులో ఉంచారు. ఈ సమీక్షలో సీఎస్ కె.విజయానంద్, వ్యవసాయ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి బి.రాజశేఖర్, సీసీఎల్ఏ స్పెషల్ చీఫ్ సెక్రటరీ జయలక్ష్మీ, సీఎం ముఖ్యకార్యదర్శి ముద్దాడ రవిచంద్ర, ఆర్థిక శాఖ ముఖ్యకార్యదర్శి పియూష్ కుమార్, సీఎం కార్యదర్శి రాజమౌళి, అగ్రికల్చర్ డైరెక్టర్ డిల్లీరావు, జిల్లాల కలెక్టర్లు పాల్గొన్నారు.


## విలేకరులు కావలెను..

"ఎల్లో సింగం" తెలుగు దినపత్రికకు ఆంధ్రప్రదేశ్ లోని అన్ని జిల్లాలకు జిల్లా స్టాఫ్ రిపోర్టర్స్, అన్ని నియోజకవర్గాలకు ఆర్.సి ఇంచార్జ్ లు మరియు అన్ని మండలాలకు యంగ్ అండ్ డైనమిక్ రిపోర్టర్లు కావలెను..

చంద్రబాబు.. ఈ పేరు వింటేనే మనకు గుర్తొచ్చేది ఓ విజన్. ఓ నాయకుడిగా దూరదృష్టితో ఎప్పుడూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్లేలా నిరంతరం పరితపిస్తూ శ్రమిస్తుంటారు. ఆయనో విజనరీ లీడర్. అనుక్షణం కష్టపడే తత్వం ఆయన సొంతం. తెలుగు రాష్ట్రాల్లోనే కాదు.. జాతీయ రాజకీయాల్లోనూ ఆయనకంటూ ఒక ప్రత్యేక స్థానం ఉంది. ఇది కాదనలేని సత్యం. ఏడు పదుల వయస్సులోనూ అలుపెరుగని రాజకీయ నాయకుడు ఆయన. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజల అభ్యున్నతి కోసం ఆయన నడుస్తున్న బాట అందరికీ మేలుకొలుపు. చంద్రబాబు నాయుడు గారి నాయకత్వంలోనీ కొత్తగా కొలువుతీరిన ఎన్డీఏ కూటమి ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు, ప్రజలకు అందిస్తున్న పథకాలు ఎప్పటికప్పుడు "ఎల్లో సింగం" దినపత్రిక మీకు అందించబడుతుంది.. రాష్ట్ర ప్రభుత్వానికి మా వంతు బాధ్యతగా రాష్ట్ర మంత్రి మండలి తీసుకునే నిర్ణయాలు, ప్రభుత్వ పథకాలను ఎప్పటికప్పుడు ప్రజలకు చేరవేసి ఆ పథకాలపై వారికి అవగాహన కల్పించి ప్రభుత్వంపై మంచి ఉద్దేశం కలిగించే విధంగా "ఎల్లో సింగం" ముందుకు వెళుతుంది. చంద్రబాబు నాయుడు గారి ఆశయాలు, ఆలోచనలు అనుగుణంగా మన రాష్ట్ర అభివృద్ధి కోసం "ఎల్లో సింగం" తో కలిసి ముందుకు వెళ్లాలనుకునే ఆసక్తి ఉన్న యువతీ, యువకులు మా దినపత్రికలో జాయిన్ అవ్వగలరు...

నిజాలను నిర్భయంగా వెలికితీసి, ప్రజలకు ప్రభుత్వానికి వారధిలాగా పనిచేసి, జర్నలిజం విలువలను కాపాడుతూ, తెలుగు ప్రజల లోగిళ్లలో, తెలుగు ప్రజల కోసం జర్నలిస్టుల గుండె చప్పుడుగా అమరావతి కేంద్రంగా దిగ్విజయంగా ప్రచురితమవుతున్న "ఎల్లో సింగం" దినపత్రిక కు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ లు, ఆర్.సి. ఇన్చార్జ్ లు మరియు అన్ని మండలా లకు యంగ్ అండ్ డైనమిక్ రిపోర్టర్లు కావలెను.

**మీరు పంపవలసినవి:**

1. బయోడేటా 2. ఆధార్ కార్డ్ 3. పాస్పోర్ట్ ఫోటో
4. గతంలో మీరు పని చేసినచో ఐడి కార్డ్

మీ వివరాలను ఈ క్రింది వాట్సప్ కు పంపగలరు: 99490 93032
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్: 99490 93032
మీ వివరాలను ఈ క్రింది మెయిల్ కు పంపగలరు..
Email Id: yellowsingamcbn@gmail.com
Website : https://www.yellowsingam.com


# అధిష్టానం నిర్ణయమే ఫైనల్

- పులివెందుల జెడ్పీటీసీ ఉప ఎన్నికపై టీడీపీ హైకమాండ్ ఆఖరి మాట
- పోటీపై కార్యకర్తల అభిప్రాయాలు: బీటెక్ రవి కుటుంబం నుంచి అభ్యర్థిగా అవకాశాలు
- సీఎం చంద్రబాబు ఆదేశాలకే తుది నిర్ణయం: మంత్రి సవిత
- శ్రేణులు పోటీకి సిద్ధం, తుది ప్రకటన నేటే వస్తుందని అంచనా
- పులివెందులలో టీడీపీ శ్రేణుల సమ్మేళనానికి ఉత్సాహ స్పందన



**కడప/పులివెందుల, జూలై 31(ఎల్లో సింగం):** పులివెందుల జెడ్పీటీసీ ఉప ఎన్నికల్లో టీడీపీ పోటీ చేయడంపై పార్టీ అధిష్టానం నిర్ణయమే ఫైనల్ అని జిల్లా ఇన్చార్జి మంత్రి, రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవిత స్పష్టం చేశారు. పులివెందుల టీడీపీ కార్యాలయంలో గురువారం ఉదయం నియోజక వర్గ పార్టీ కార్యకర్తలు, నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు శ్రీనివాసుల రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ బీటెక్ రవితో కలిసి ఇన్చార్జి మంత్రి సవిత పాల్గొన్నారు. పులివెందుల జెడ్పీటీసీ ఉప ఎన్నికల్లో పోటీపై వారి అభిప్రాయాలు తెలుసుకున్నారు. అనంతరం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. రోడ్డు ప్రమాదంలో జెడ్పీటీసీ ఆకేపాటి అమర్ నాథ్ రెడ్డి మృతిచెందడంతో ఉప ఎన్నిక అనివార్యమైందన్నారు. ఉప ఎన్నికల్లో పోటీపై టీడీపీ అధిష్టానం నిర్ణయమే ఫైనల్ అని అన్నారు. టీడీపీ జాతీయ అధ్యక్షుడు, సీఎం చంద్రబాబు ఆదేశానుసారం నడుచుకుంటామని స్పష్టంచేశారు. ఉప ఎన్నికల్లో పోటీకి టీడీపీ శ్రేణులు సిద్ధంగా ఉన్నాయన్నారు. పులివెందుల జెడ్పీటీసీ ఉప ఎన్నికల బరిలో మాజీ ఎమ్మెల్సీ బీటెక్ రవి సతీమణిని గాని, ఆయన తమ్ముడిని గాని బరిలో నిలపాలని నియోజ వర్గ నేతలు, కార్యకర్తలు నిర్ణయించారన్నారు. ఇదే విషయం అధిష్టానం దృష్టికి తీసుకెళతామని, సీఎం చంద్రబాబునాయుడు తీసుకునే నిర్ణయం మేరకు పోటీపై స్పష్టత వస్తుందని వెల్లడించారు. శుక్రవారమే నామినేషన్లకు చివరి రోజని, నేటి సాయంత్రంలోగా అధిష్టానం నిర్ణయం తీసుకునే అవకాశం ఉందని ఇన్చార్జి మంత్రి తెలిపారు. ఈ సమావేశంలో సమావేశంలో టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు శ్రీనివాసుల రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ బీటెక్ రవి పాల్గొన్నారు. అంతకుముందు పులివెందులకు చేరుకున్న ఇన్చార్జి మంత్రి సవితకు తెలుగు తమ్ముళ్లు ఘన స్వాగతం పలికారు.

# ప్రకృతి @ అమరావతి

- అమరావతి ఇన్ నేచర్ కాన్సెప్ట్
- భవిష్యత్ నగరానికి హరిత ప్రాణం
- ఏడు ఋతువులకు ఏడు రంగులు
- దేశీయ వృక్షాలు.. ఔషధ మొక్కలతో ఆరోగ్య నగరం
- సింగపూర్ తరహా గృహనిర్మాణం.. బిడదారి మోడల్
- కృష్ణా తీరాన ప్రకృతి సందడి.. రివర్ ఫ్రంట్ విజన్
- సింగపూర్ బిడదారి హౌసింగ్ ప్రాజెక్టు తరహాలో అమరావతిలో గృహనిర్మాణం
- అమరావతి బ్యూటిఫికేషన్, గ్రీన్-బ్లూ మాస్టర్ ప్లాన్‌పై సీఎం చంద్రబాబు సమీక్ష



**అమరావతి, జూలై 31(ఎల్లో సింగం):** రాజధాని అమరావతి నగరాన్ని అతిపెద్ద లంగ్ స్పేస్ నగరంగా తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. అమరావతి ఇన్ నేచర్ అనే కాన్సెప్టుతో హరిత ప్రణాళికల్ని అమలు చేయాలని సూచించారు. గురువారం సచివాలయంలో అమరావతి బ్యూటిఫికేషన్, గ్రీన్-బ్లూ మాస్టర్ ప్లాన్ పై సీఎం చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. రాజధానిలో నిర్మితం అవుతున్న ప్రధాన ట్రంక్ రోడ్లు, అనుబంధ రహదారులు, ఎల్పీఎస్ లేఅవుట్ల వద్ద నిర్మించే రహదారులు, బఫర్ జోన్లు, గ్రీన్ జోన్లు, ముఖ్యమైన కూడళ్లను అత్యంత ఆహ్లాదకరంగా ఉండేలా తీర్చిదిద్దేందుకు వీలుగా పచ్చదనాన్ని పెంపొందించాలని సీఎం స్పష్టం చేశారు. రహదారుల వెంబడి అవెన్యూ ప్లాంటేషన్ చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు.

అమరావతిలో అంతర్జాతీయ ప్రమాణాలతో పార్కులు, హరిత ప్రాంతం ఉండేలా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. అలాగే ఔషధ మొక్కలు నాటటంతో పాటు రాజధాని ప్రాంతం అంతా జీవ వైవిధ్య ప్రాంతంగా మారాలని పేర్కొన్నారు. గ్రీన్ బెల్ట్ , బఫర్ జోన్లలో దేశీయ వృక్ష జాతులు ఉండేలా చూడాలని సూచించారు. అలాగే రివర్ ఫ్రంట్ ను అత్యంత ఆహ్లాదకరంగా తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రి అన్నారు.

### బ్లూ, గ్రీన్, పుష్ప వికసిత రాజధాని

గ్రీన్, బ్లూ నగరంగా అమరావతిని తీర్చిదిద్దటంతో పాటు ఏడాది పొడవునా వివిధ కాలాల్లో వేర్వేరు జాతుల పుష్పాలు వికసించి ఆహ్లాద పరిచేలా మొక్కలు నాటాలని సీఎం పేర్కొన్నారు. ప్రజలు, పర్యాటకులు వాటి గురించి మాట్లాడుకునేలా ఈ పుష్పాలు సీజన్ల వారీగా వచ్చేలా ప్రణాళిక చేపట్టాలని స్పష్టం చేశారు. రాజధాని ప్రాంతంలో వివిధ ఫల, పుష్ప జాతులకు చెందిన మొక్కలు, చెట్లు ఉండేలా కార్యాచరణ చేపట్టాలని ఏడీసీ అధికారులకు సూచించారు. అమరావతిని సుందరంగా తీర్చిదిద్దేందుకు బెంగుళూరు నగరంతో పాటు సింగపూర్ సహా వివిధ ప్రాంతాలను కూడా పరిశీలించాలని పేర్కొన్నారు. అలాగే ఔషధ మొక్కలు, అరుదైన, అంతరించి పోతున్న జాతుల మొక్కలు, వృక్షాలను కూడా సంరక్షిస్తున్న ప్రాంతంగా అమరావతి ఉండాలని సూచించారు. ఔషధ మొక్కలను పెంచేందుకు ప్రముఖ యోగాగురు బాబారామ్ దేవ్ నుంచి సూచనలు సలహాలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఏపీలో నర్సరీలు కలిగిన ప్రాంతంగా ప్రసిద్ధి చెందిన కడియంను కూడా ప్రోత్సహించేలా చూడాలన్నారు. హిమాలయాల నుంచి కన్యాకుమారి వరకూ వివిధ ప్రాంతాల్లో ఉన్న దేశీయ వృక్ష జాతులను కూడా అమరావతిలో పెంచేందుకు చర్యలు చేపట్టాలన్నారు. ఈ గ్రీన్ ప్రాంతం అంతా కాలుష్యాన్ని నియంత్రించటంతో పాటు ప్రజల ఆరోగ్యాన్ని పరిరక్షించేలా ఉండాలని స్పష్టం చేశారు. అమరావతి బ్యూటిఫికేషన్ ప్రణాళికలో స్థానికంగా ఉన్న యూనివర్సిటీలు, విద్యార్థుల సహకారం కూడా తీసుకోవాలని సూచించారు. చారిత్రక నగరంగా అమరావతి సంస్కృతీ సంప్రదాయాలు ఉట్టిపడటంతో పాటు ఆధునికంగా పార్కులను తీర్చిదిద్దాలని అన్నారు.

### సేదదీరేలా కృష్ణా రివర్ ఫ్రంట్

రాజధాని అమరావతి నగరంలోనూ అత్యంత నాణ్యమైన, అందరికీ అందుబాటులో గృహ నిర్మాణం ఉండాలని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. సింగపూర్‌లోని బిడదారి హౌసింగ్ ప్రాజెక్టు తరహాలోనే రాజధాని నగరంలో గృహ నిర్మాణ ప్రాజెక్టుల వద్ద ఆహ్లాదకరమైన వాతావరణం ఉండేలా చెట్లు, పార్కులు నిర్మించాలని స్పష్టం చేశారు. 250 ఎకరాల ప్రాంతంలో 10 వేల మంది నివసించేలా బిడదారి ఎస్టేట్ ను నిర్మించారన్నారు. అలాగే ప్రకృతిలో సేదదీరేలా వివిధ ప్రాంతాలను తీర్చిదిద్దాలన్నారు. రాజధానిలో నిర్మించే వివిధ పార్కుల్లో వివిధ దేశాల పేర్లను పెట్టటంతో పాటు ఆయా దేశాల్లో పెరిగే పుష్ప జాతుల మొక్కలు ఉండేలా చూడాలన్నారు. ప్రధాన రహదారులకు ప్రకృతి పేర్లు కలిసొచ్చేలా పెట్టాలని స్పష్టం చేశారు.

అలాగే అమరావతిలో కొండవీటి వాగు, పాలవాగు సహా కాలువల వ్యవస్థను కూడా అత్యంత సుందరంగా కనిపించేలా ప్రణాళికలు చేయాలని స్పష్టం చేశారు. కృష్ణాతీరం ఇరువైపులా అహ్లాదకరమైన వాతావరణం ఉండేలా మార్చాలన్నారు. రహదారి మార్గాలకు ఇరువైపులా సైక్లింగ్ ట్రాక్ లు ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి సూచించారు.

శాఖమూరు రిజర్వాయర్ ను 50 ఎకరాల ప్రాంతంలో సిద్ధం చేస్తున్నట్టు ఏడీసీ అధికారులు సీఎంకు వివరించారు. ఆ సరస్సు చుట్టూ గ్రీనింగ్ తో పాటు సేదతీరేందుకు వీలుగా చెట్లను నాటాలని సీఎం సూచించారు. రహదారుల వెంట వెళ్తున్న వారు కూడా ప్రకృతిని ఆస్వాదించేలా బ్యూటిఫికేషన్ జరగాలని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. మరోవైపు కృష్ణానదిలో ప్రకాశం బ్యారేజికి ఎగువన ఉన్న ఆరు దీవుల్ని కూడా సుందరంగా తీర్చిదిద్ది రివర్ ఫ్రంట్ లను ఏర్పాటు చేయనున్నట్టు అధికారులు వివరించారు. అయితే పర్యావరణానికి ఎక్కడా ఇబ్బంది లేకుండా చూడాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఉండవల్లి కొండ ఉన్న ప్రాంతం నగరంలో మధ్యన ఉంటుందని ఎక్కడి నుంచి చూసినా పూలతో అందమైన వనంలా కనిపించేలా మొక్కలు నాటాలని అన్నారు.

# సీఎం చంద్రబాబు రాకకు ఏర్పాట్లూ పూర్తి

- జమ్మలమడుగులో భారీ పీ-4 కార్యక్రమం
- రూ.165 కోట్ల పర్యాటక ప్రాజెక్టుల శంకుస్థాపన
- జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి సవిత



**కడప/జమ్మలమడుగు, జూలై 31(ఎల్లో సింగం):** సీఎం చంద్రబాబు రాక కోసం అన్ని ఏర్పాట్లూ పూర్తి చేసినట్లు జిల్లా ఇన్చార్జి మంత్రి, రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. జమ్మలమడుగులో పర్యటన సందర్భంగా సీఎం చంద్రబాబునాయుడు ఎన్టీఆర్ భరోసా పథకం సామాజిక పెన్షన్ల పంపిణీ, పీ-4 కార్యక్రమంతో పాటు టీడీపీ క్యాడర్ తోనూ సమావేశం కానున్నారని తెలిపారు. రూ.165 కోట్ల విలువైన పర్యాటక ప్రాజెక్టులకు కూడా సీఎం చంద్రబాబు శంకుస్థాపన చేయనున్నట్లు వెల్లడించారు. జమ్మలమడుగులోని ఓ రిసార్టులో గురువారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేశ్, ఎమ్మెల్యేలు ఆదినారాయణ రెడ్డి, పుత్తా కృష్ణచైతన్య రెడ్డి, టీడీపీ నాయకులతో కలిసి ఇన్చార్జి మంత్రి సవిత మాట్లాడారు. శుక్రవారం ఒకటో తేదీ కావడంతో, జమ్మలమడుగులో సామాజిక పెన్షన్ల పంపిణీ కోసం సీఎం చంద్రబాబునాయుడు వస్తున్నారన్నారు. పేదరిక నిర్మూలనే ధ్యేయంగా ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న పీ-4 మోడల్ సమావేశంలోనూ ఆయన పాల్గొంటున్నారన్నారు. అనంతరం టీడీపీ నాయకులు, కార్యకర్తలతో సీఎం చంద్రబాబు భేటీ కానున్నారని మంత్రి సవిత వెల్లడించారు. కూటమి ప్రభుత్వం రాకతో కడప జిల్లాకు మహర్దశ పట్టిందన్నారు. జిల్లాలో పారిశ్రామిక రంగ అభివృద్ధితో పాటు పర్యాటక అభివృద్ధికి సీఎం చంద్రబాబునాయుడు పెద్దపీట వేస్తున్నారన్నారు. శుక్రవారం గండికోటలో రూ.160 కోట్ల పర్యాటక ప్రాజెక్టుల పనులకు శంకుస్థాపన చేయనున్నారన్నారు. అందులో రూ.80 కోట్లతో గండికోటను అభివృద్ధి చేయనున్నామన్నారు. రాష్ట్రాభివృద్ధిలో పర్యాటకం కీలకమని సీఎం చంద్రబాబునాయుడు భావిస్తుంటారన్నారు. అందుకే రాష్ట్రంలో పర్యాటక రంగ అభివృద్ధికి ప్రత్యేక దృష్టి సారించారన్నారు. పేదరిక నిర్మూలనలో భాగంగా చేపట్టనున్న పీ-4 మోడల్ తో బడుగు, బలహీన వర్గాలకు ఎంతో మేలు కలుగుతుందన్నారు. నియోజక వర్గంలో పీ-4లో అమలులో భాగంగా గూడెంచెరువు వద్ద ప్రజా వేదిక బంగారు కుటుంబాలు, మార్గదర్శకులు, ప్రజలతో సీఎం చంద్రబాబు సమావేశం కానున్నారన్నారు. అనంతరం టీడీపీ కార్యకర్తలు, నాయకులతోనూ ప్రత్యేకంగా భేటీ కానున్నారని తెలిపారు. రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమాన్ని సీఎం చంద్రబాబు జోడు గుర్రాల్లా పరుగులు తీయిస్తున్నారన్నారు. దేశ విదేశాలు తిరిగి రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకొస్తున్నారన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలోనూ ఇవ్వని విధంగా ఏపీలో పెన్షన్లు అందిస్తున్నామన్నారు. ఆగస్టు 2 నుంచి అన్నదాత సుఖీభవ పథకం, అదే నెల 15వ తేదీ నుంచి ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించనున్నట్లు జిల్లా ఇన్చార్జి మంత్రి సవిత వెల్లడించారు..

### సీఎం చంద్రబాబు రాకకు అంతా రెడీ

సీఎం చంద్రబాబు పర్యటన నిమిత్తం అన్ని ఏర్పాట్లూ సిద్ధం చేసినట్లు జిల్లా ఇన్చార్జి మంత్రి సవిత తెలిపారు. జమ్మలమడుగులోని గవర్నమంట్ పాలిటెక్నిక్ కళాశాల సమీపంలో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ ను, అనంతరం గూడెం చెరువు వద్ద ప్రజా వేదిక ఏర్పాట్లను పరిశీలించామన్నారు. పోలీసులు, ఇతర శాఖాధికారులు సమన్వయంగా సీఎం చంద్రబాబు పర్యటనను విజయవంతం చేయడానికి రేయింబవళ్లు కృషి చేస్తున్నట్లు జిల్లా ఇన్చార్జి మంత్రి సవిత తెలిపారు.

### సీఎం చంద్రబాబు పర్యటనా ఏర్పాట్ల పరిశీలన

అంతకుముందు సీఎం చంద్రబాబునాయుడు పర్యటనా ఏర్పాట్లను జిల్లా ఇన్చార్జి మంత్రి సవిత పరిశీలించారు. ముందుగా, జమ్మలమడుగులోని గవర్నమంట్ పాలిటెక్నిక్ కళాశాల సమీపంలో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ ను, అనంతరం గూడెం చెరువు వద్ద ప్రజా వేదిక ఏర్పాట్లను పరిశీలించారు. సభాస్థలి వద్ద ఏర్పాట్లను త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. సీఎం చంద్రబాబు పర్యటన నేపథ్యంలో ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టాలని స్పష్టంచేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి పర్యటనల సలహాదారు పెందుర్తి వెంకటేష్, శాసన సభ్యులు పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి, టీడీపీ నాయకులు రెడ్డప్ప గారి శ్రీనివాసుల రెడ్డి, భూపేష్ రెడ్డి, కడప, బద్వేల్ ఆర్డీవోలు జాన్ ఎర్విన్, చంద్ర మోహన్, పోలీసు అధికారులు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతీ నీటి బొట్టూ సద్వినియోగం కావాలి

- ఒక్క నీటి బొట్టుకీ విలువ ఉన్న రోజులివి!
- వృథా నీటిని సమృద్ధిగా మార్చే సర్కారు వ్యూహం
- నీటి చుక్కనూ నిఖార్సైన ఉపయోగానికి!
- నది ప్రవాహం... పంటల పునాది!
- రాష్ట్రంలో 882 టీఎంసీల నీటి నిల్వలు
- రాయలసీమ రిజర్వాయర్లకు ప్రత్యేక ప్రాధాన్యం
- 31న కుప్పం బ్రాంచ్ కెనాల్‌కు హంద్రీనీవా నీళ్లు
- ప్రతి రోజు 4 టీఎంసీల నీటిని తరలించే యత్నాలు
- ప్రాజెక్టుల్లో నీటి నిల్వలపై సీఎం చంద్రబాబు సమీక్ష



**అమరావతి, జూలై 31(ఎల్లో సింగం):**

సముద్రంలోకి వృథాగా పోతున్న నీటితో రిజర్వాయర్లు నింపాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. ప్రత్యేకించి రాయలసీమ జిల్లాల్లోని ప్రాజెక్టులు, రిజర్వాయర్లు, చెరువులకు ఈ నీటిని తరలించాలని సీఎం దిశానిర్దేశం చేశారు. గురువారం సచివాలయంలో సాగునీటి ప్రాజెక్టుల్లో నీటి నిల్వలు సమర్ధ నీటి నిర్వహణపై జల వనరుల శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ప్రతీ నీటి బొట్టును సద్వినియోగం చేసుకునేలా ప్రణాళిక ఉండాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ప్రస్తుతం రాష్ట్రంలోని ప్రధాన ప్రాజెక్టుల్లో 771 టీఎంసీల మేర నీటి నిల్వలు ఉన్నాయని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. అలాగే మధ్య స్థాయి ప్రాజెక్టుల్లో 43 టీఎంసీలు, చిన్న నీటి చెరువుల్లో 67 టీఎంసీల మేర నీరు నిల్వ ఉందని తెలిపారు. మొత్తంగా రాష్ట్రవ్యాప్తంగా రిజర్వాయర్లు, చెరువుల్లో 882 టీఎంసీల మేర నీరు ఉన్నట్టు వివరించారు. ప్రస్తుతం కృష్ణా, గోదావరి నదుల్లో వరద ప్రవాహాలు కొనసాగుతున్నందున రాయలసీమలోని ప్రాజెక్టులకు నీటిని తరలించే అంశంపై సీఎం అధికారులకు దిశా నిర్దేశం చేశారు. నదుల్లోకి ఇంకా ఎన్ని రోజుల పాటు ప్రవాహాలు కొనసాగే అవకాశం ఉందని ముఖ్యమంత్రి ఆరా తీశారు. సోమశిల, కండలేరు, గండికోట, బ్రహ్మం సాగర్, పైడిపాలెం తదితర రిజర్వాయర్లన్నీ నింపాలని సీఎం ఆదేశించారు. రాయలసీమ ప్రాంతంలోని రిజర్వాయర్లు, చెరువుల్లోకి ఇంకా 132 టీఎంసీల మేర నీటిని నింపేందుకు అవకాశం ఉందని అధికారులు తెలిపారు. సగటున ప్రతీ రోజూ 4 టీఎంసీల మేర నీటిని తరలిస్తే ఎన్ని ప్రాజెక్టులను నింపే అవకాశం ఉందో చూడాలని సీఎం సూచించారు. వీలైనంత మేర నీటిని తరలించి తుంగభద్ర, పెన్నా రివర్ బేసిన్లలో ఉన్న రిజర్వాయర్లను నింపాలన్నారు. గండికోట, మైలవరం, పీఏబీఆర్, చిత్రావతి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ల నుంచి కాలువలకు నీటిని విడుదల చేసి మరోవైపు వీటిని నింపాలని సూచిచారు. పోతిరెడ్డిపాడు, మచ్చుమర్రి, హంద్రీనీవా నుంచి జీడిపల్లి రిజర్వాయర్ కు కూడా నీటిని తరలించుకునే అవకాశాలను పరిశీలించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. నీటిని తరలించాలని స్పష్టం చేశారు. వీలైనంత వరకూ వ్యయం లేకుండా గ్రావిటీ ద్వారా నీటిని తరలించాలని సీఎం అధికారులకు సూచనలు చేశారు.


### చెరువులతో పాటు భూగర్భజలాలు కూడా నిండాలి

రాష్ట్రంలోని 43 వేల చెరువులను నింపటం ద్వారా భూగర్భజలాలను కూడా రీఛార్జి చేయవచ్చని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. 1 మీటరు మేర భూగర్భజలాలు పెరిగితే 120 టీఎంసీల నీరు నిల్వ చేసినట్టేనని అన్నారు. ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా సగటున భూగర్భజలాలు 9.8 మీటర్ల లోతున ఉన్నాయని అధికారులు వివరించారు. ఈ వ్యత్యాసాన్ని తగ్గించి మరో 5 మీటర్ల మేర నిల్వలు పెరిగేలా చర్యలు తీసుకుంటే 600 టీఎంసీల నీరు అందుబాటులోకి వస్తుందని సీఎం స్పష్టం చేశారు. రుతుపవనాల సీజన్ సాధారణ వర్షపాతం అంచనాలు ఉన్నందున అన్ని రిజర్వాయర్లలో 1300 టీఎంసీల మేర నీరు నిల్వ అవుతుందన్నారు. తద్వారా ఖరీఫ్, రబీ సీజన్లకు పుష్కలంగా నీరు అందుబాటులో ఉంటుందని సీఎం అన్నారు. గ్రావిటీతో పాటు మొబైల్ లిఫ్టుల ద్వారా ఎన్ని చెరువులు నింపవచ్చన్న అంశాన్ని పరిశీలించాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

బ్రహ్మం సాగర్, గోరకల్లు, మారాల, చెర్లోపల్లి, పత్తికొండ ప్రాజెక్టులకు దిగువన ఉన్న అన్ని చెరువుల్ని తక్షణం నింపాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. మరోవైపు రిజర్వాయర్లు, చెరువులు నింపే అంశంపై సాగునీటి సంఘాలను క్రియాశీలకం చేయాలని సీఎం స్పష్టం చేశారు. మొత్తంగా ఈ సీజన్ లో చివరి ఆయకట్టు వరకూ ఎంత మేర నీరు తీసుకెళ్లగలం అనేది ముఖ్యమని సీఎం స్పష్టం చేశారు. అలాగే చెరువులు, ప్రాజెక్టుల మరమ్మతులను కూడా వేగంగా పూర్తి చేయాలని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. కుప్పం బ్రాంచ్ కెనాల్ కు ఆగస్ట్ 31న నీళ్లు తీసుకెళ్లేలా కార్యాచరణ సిద్ధం చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సీఎం చంద్రబాబు పాల్గొననున్నారు. సమీక్షలో మంత్రి నిమ్మల రామానాయుడు, ఇరిగేషన్ శాఖ స్పెషల్ సీఎస్ సాయి ప్రసాద్, అధికారులు పాల్గొన్నారు.

## ఎల్లో సింగం ఆధ్వర్యంలో

# యువతకు భవిత... మత్తుకు చెక్




**మంగళగిరి, జూలై 31(ఎల్లో సింగం):**

యువత మత్తు వ్యసనానికి బానిస కాకుండా, ఉన్నత స్థాయికి ఎదగాలని దృఢ సంకల్పంతో ఎల్లో సింగం ఆధ్వర్యంలో "ప్రజానాడి" రూపంలో యువత ఎదుగుదల లక్ష్యంగా డ్రగ్స్ మరియు మానవ సంబంధాలపై కే.సీ.డబ్ల్యూ.ఈ.ఈ.ఎస్ జడ్పీ హై స్కూల్, ఉండవల్లి జడ్పీ హై స్కూల్‌లో గురువారం విద్యార్థిని, విద్యార్థులకు అవగాహన కార్యక్రమం ఏర్పటుచేశారు. ఈ కార్యక్రమం ద్వారా యువతలో మత్తు వ్యసనం బారీన పడకుండా మానవ సంబంధాలపై స్పష్టత కల్పించారు.

ఈ కార్యక్రమంలో 'ప్రజానాడి చైతన్యంతో యువతకు జీవిత దిక్సూచి' అని మత్తు పదార్థాల దుష్ప్రభావాలను విద్యార్థులకు వివరించారు. యువత మత్తు వ్యసనంలో చిక్కుకుంటే వారి వ్యక్తిగత, సామాజిక ప్రగతికి పెద్ద ముప్పు అని హెచ్చరించారు. అందువల్ల యువత మత్తుకు దూరంగా ఉండాలని, తమ లక్ష్యాలపై కేంద్రీకరించాలని సూచించారు.

అంతేకాకుండా, మానవ సంబంధాల పట్ల అవగాహన పెంపొందించడమూ ఈ కార్యక్రమంలో ముఖ్యాంశంగా నిలిచింది. "ప్రజానాడి" మంచి మానవ సంబంధాలు జీవితాన్ని సంతోషకరంగా, విజయవంతంగా తీర్చిదిద్దడంలో ఎంత కీలకమో వివరించారు. యువతలో బలమైన సంబంధాలు, అవగాహన కలిగితేనే సమాజంలో మంచి మార్పులు సాధ్యమవుతాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎల్లో సింగం ఛైర్మన్ వి.సూర్య చౌదరీ, డైరెక్టర్ నవీన్, కెమెరా మ్యాన్ సౌరభ్ కూమార్, ఎస్ కే రాజు కళ బృందం, నవులూరు పాఠశాల సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.







# ఐదేళ్లలో రూ.45వేల కోట్ల పెట్టుబడులు!

- సీఎం చంద్రబాబు నేతృత్వంలో సింగపూర్ పర్యటన విజయవంతం
- ఏపీ వైపు సింగపూర్ పెట్టుబడుల ప్రవాహం!
- బాబు బాటలో సింగపూర్ నుంచి పెట్టుబడుల వరాలు
- ఏపీకి ఆర్థిక బలంతో పరవళ్లు
- చంద్రబాబు పోయిన దారి... పెట్టుబడుల పంట
- గత పదేళ్లలో వచ్చిన పెట్టుబడులకంటే 14నెలల్లో వచ్చిందే ఎక్కువ
- విలేకరుల సమావేశంలో రాష్ట్ర విద్య, ఐటి, శాఖల మంత్రి లోకేష్



**అమరావతి, జూలై 31(ఎల్లో సింగం):** సీఎం చంద్రబాబునాయుడు నేతృత్వంలో 4రోజులపాటు విజయవంతంగా సింగపూర్‌లో పర్యటన పూర్తిచేశాం, రాబోయే అయిదేళ్లలో గవర్నమెంట్ ఆఫ్ సింగపూర్ ఇన్వెస్టిమెంట్ కార్పొరేషన్ (జిఐసి) సింగపూర్ సావరిన్ ఫండ్ ద్వారా ఎపిలో 45వేల కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు ఒప్పందం కుదుర్చుకున్నాం, ఇది రాష్ట్రంలో యువతకు గుడ్ న్యూస్, జగన్ కు బ్యాడ్ న్యూస్ అని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ అన్నారు. ఉండవల్లి నివాసంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో రాష్ట్రానికి పెట్టుబడుల సాధన, బ్రాండ్ ఇమేజ్‌ను పెంచడమే లక్ష్యంగా సీఎం చంద్రబాబు నేతృత్వంలో 4రోజుల పాటు నిర్వహించిన సింగపూర్ టూర్ విశేషాలను ఆయన వివరించారు. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ... 1995 నుంచి సింగపూర్‌తో చంద్రబాబుకి అనుబంధం ఉంది. సింగపూర్‌లో మాకు తెలుగువారు ఘనస్వాగతం పలికారు, సింగపూర్ చరిత్రలో గతంలో ఎన్నడూ లేనివిధంగా 2వేలమంది తెలుగువారు వచ్చారు, రాష్ట్రంలో పెట్టుబడుల కోసం పలు కంపెనీల నుంచి కమిట్ మెంట్స్ తీసుకున్నాం, రాబోయే రోజుల్లో పెద్దఎత్తున పెట్టుబడులు రాబోతున్నాయి. రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి నేరపూరిత రాజకీయాలు చేస్తున్నారు. సీఎం ఉదయం 8 నుంచి రాత్రి 11.30వరకు రాష్ట్రం కోసం అహర్నిశలు కష్టపడుతున్నారు. సిఎంతో పాటే మేం కూడా పోటీపడి పనిచేస్తున్నాం.

## రికార్డులను సరిచేయడానికే వెళ్లాం

అధికారంలో ఉన్నా, లేకపోయినా చంద్రబాబుని అక్కడి ప్రభుత్వం గౌరవిస్తూ వస్తుంది. సిఎం నేతృత్వంలో నారాయణ, టిజి భరత్ నేను, అయిదుగురు ఐఎఎస్‌లు సింగపూర్ వెళ్లాం. రికార్డులను సరిచేయడానికే వెళ్లాం. గతంలో వారితో మాట్లాడకుండా ఏకపక్షంగా ఒప్పందాలు రద్దుచేసి సింగపూర్ కంపెనీలను తరిమేశారు. ప్రపంచవ్యాప్తంగా పారదర్శకతలో టాప్ –5లో సింగపూర్ ఉంటుంది. అలాంటి దేశంపై అవినీతి ముద్రవేసేందుకు ప్రయత్నించారు. దీనివల్ల భారతదేశం కూడా నష్టపోయింది. మన రిప్యూటేషన్ పోయింది. సింగపూర్ అధ్యక్షుడు ధర్మన్ ధర్మన్ షణ్ముగ రత్నం, మంత్రి టాన్ సీలింగ్‌తో సహా అక్కడ ప్రభుత్వ పెద్దలందరితో చర్చలు జరిపాం. నాలుగురోజుల్లో సీఎం చంద్రబాబు 26 ముఖాముఖి సమావేశాల్లో పాల్గొన్నారు. నేను 19 పారిశ్రామికవేత్తలతో చర్చలతో సహా 35 కార్యక్రమాలకు హాజరయ్యాను. టువాస్ పోర్టు, జురాంగ్ పెట్రో కెమికల్స్, ఐటి, ఎలక్ట్రానిక్స్, గ్రీన్ ఎనర్జీ, స్పోర్ట్స్ రియల్ ఎస్టేట్ కంపెనీలతో చర్చించాం.

## పెట్టుబడులను అడ్డుకునేందుకు కుట్ర

మురళీకృష్ణ అనే వ్యక్తి సింగపూర్ ప్రభుత్వానికి మంత్రులు, అధికారులు, హైకమీషనర్ కు రాష్ట్రంలో అస్థిరమైన ప్రభుత్వం ఉందని, పెట్టుబడులు పెట్టొద్దని ఈ – మెయిల్ పంపారు. మేం ఆరాతీస్తే ఆ వ్యక్తి పెద్దిరెడ్డికి చెందిన పిఎల్ఆర్ కంపెనీతో, వైసిపి నేతలతో తరచూ మాట్లాడారు. రాష్ట్రంలో అభివృద్ధిని అడ్డుకునేందుకే ఇటువంటి కుట్రలకు తెరలేపారు. టిసిఎస్‌కు 99 పైసలకే భూములిస్తే కోర్టులో కేసులు వేశారు. అయితే వారికి కోర్టు అక్షింతలు వేసింది. అడుగడుగునా అభివృద్ధిని, పెట్టుబడులను అడ్డుకోవడానికి కుట్రలు పన్నుతున్నారు. చెన్నయ్‌లో ఒక కంపెనీకి ఇబ్బంది వస్తే రాజకీయాలకు అతీతంగా అక్కడ రాజకీయా పక్షాలన్నీ సింగపూర్ హైకమిషనర్ వద్దకు వెళ్లారు. రాజకీయ పోరాటం చెన్నయ్ వరకే, బయటకు వచ్చాక మేమంతా తమిళనాడు వాళ్లం, రాష్ట్రం కోసం కలసికట్టుగా ప్రయత్నిస్తామని వారు చెప్పారు. మన రాష్ట్రంలో రాష్ట్రాభివృద్ధి కోసం బాండ్స్ విడుదల చేస్తే ఆర్ బిఐ నుంచి అందరికీ ఈ–మెయిల్ ద్వారా తప్పుడు ఫిర్యాదులు చేశారు. ఇటువంటి వారివల్లే ఎపి బ్రాండ్ పడిపోతుంది. ఆ మెయిల్స్ చదువుతుంటే చాలా బాధేస్తుంది. బాబుగారి పేరు చెప్పి మేం కంపెనీలను రాష్ట్రానికి ఆహ్వానిస్తున్నాం. యుఎఇ మంత్రి ఇటీవల భారత్ పర్యటనలో విజయవాడ వచ్చాకే పక్క రాష్ట్రానికి వెళ్లారు. వైసిపి వారు మాత్రం అడ్డంకులు సృష్టిస్తున్నారు. వైసిపి నాయకుల చర్యల వల్ల ఎపితో పాటు ఆ దేశంలో ఉన్న తెలుగువారు నష్టపోతున్నారు.

## ఎపి బ్రాండ్ ను నాశనం చేసిన జగన్

2019నుంచి 24వరకు ఎపి బ్రాండ్ ను జగన్ నాశనం చేశాడు. అంతకుముందు సింగపూర్ సంస్థలు, ఎపి చేసుకున్న ఒప్పందాన్ని కనీసం చర్చించకుండా రద్దుచేశారు. ఎపికి అత్యధిక టాక్స్ పేయింగ్ కంపెనీ అయిన అమర్ రాజాను పక్క రాష్ట్రానికి తరిమారు. భారతదేశంలో అది పెద్ద మాల్ డెవలపర్ లులూ గ్రూప్ ఒప్పందం కూడా రద్దుచేశారు. దీనివల్ల నాశనమైంది ఎపి బ్రాండ్, 2024 ఎన్నికల్లో అందుకే ఎన్ డిఎ కూటమిని ప్రజలు గెలిపించారు. ఒక రాష్ట్రం, ఒక రాజధాని, అభివృద్ధి వికేంద్రీకరణ కూటమి నినాదం. అనంతపురంకు కియా, కర్నూలుకు రెన్యువబుల్ ఎనర్జీ, ప్రకాశం జిల్లాకు రిలయన్స్ కంప్రెస్ట్ బయోగ్యాస్ ప్రాజెక్టు తెచ్చాం. అమరావతికి దేశంలోనే తొలిసారిగా జనవరిలో 158 క్యూబిక్ క్యాంటమ్ కంప్యూటర్ తెస్తున్నాం. కర్నూలుకు డ్రోన్ సిటీ, క్యాంపా కోలాలాంటి కంపెనీలు వస్తున్నాయి. ఉత్తరాంధ్రకు డేటాసిటీ, ఫార్మాకంపెనీలు, ఐటి పరిశ్రమలు, భారత్ లోనే అతి పెద్ద ఆర్సెలర్ మిట్టల్ స్టీల్ ప్లాంట్ రాబోతోంది. కంపెనీల వర్టికల్, హారిజంటల్ ఇంటిగ్రేషన్ కు ప్రయత్నిస్తున్నాం. తెలంగాణాకు హైదరాబాద్, కర్నాటకకు బెంగుళూరు, తమిళనాడుకు చెన్నయ్ ఉంటే ఎపికి చంద్రబాబు ఉన్నారని ఆనాడు చెప్పాను. ఆయన సిఎం కావడంవల్లే పోయిన బ్రాండ్ తిరిగి వచ్చింది.

## పట్టుదలతో పరిశ్రమలు రప్పిస్తున్నాం

సిబిఎన్ 4.0 అంటే స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్. 2024లో గెలిచిన వెంటనే ఆదిత్య మిట్టల్ తో జూమ్ కాల్ లో చర్చించాను. ఎన్ ఎండిసి రా మెటీరియల్ కోసం సిఎంతో మాట్లాడి గ్రీన్ సిగ్నల్ ఇప్పించాను. ప్రధానితో ఈ విషయమై 3సార్లు చంద్రబాబు మాట్లాడారు. త్వరలో ఆ ప్రాజెక్టు శంకుస్థాపన చేస్తాం. 2029 నాటికి కమర్షియల్ ప్రొడక్షన్ ప్రారంభమవుతుంది. రాష్ట్రంలో డాటా సెంటర్స్ ఏర్పాటుకు పలు సందేహాలు. కొన్ని కీలకమైన సమస్యలున్నాయి. 4 సమస్యలను పరిష్కరిస్తే విశాఖపట్నంలో డాటా సెంటర్ ఏర్పాటు చేస్తామని ఒక ప్రముఖ సంస్థ మాకు చెప్పింది, వాటన్నింటినీ పరిష్కరించాం. భారతదేశంలోనే అతిపెద్ద డాటా సెంటర్ విశాఖకు రాబోతోంది. ముంబాయి వెళ్లి టాటా గ్రూప్ చైర్మన్ చంద్రశేఖరన్ తో చర్చలు జరిపా. దాంతో టాటా పవర్, టిసిఎస్ రాష్ట్రానికి వచ్చాయి. టాటా పవర్ 7గిగావాట్ల రెన్యువబుల్ ఎనర్జీ ప్రాజెక్టులను ఏర్పాటుచేయబోతోంది. విశాఖకు టిసిఎస్ ను రప్పించేందుకు ఎకరా 99పైసల చొప్పున 20ఎకరాలు ఆ సంస్థకు ఇచ్చాం. విశాఖకు ఐటి మ్యాప్ లోకి తెచ్చేందుకు ఇలా చేశాం. దావోస్ కి వెళ్లినపుడు కాగ్నిజెంట్ సిఇఓను కలిశా. విశాఖవస్తే 99 పైసలకు భూమి ఇస్తామని టిసిఎస్ రావడంతో ఆ తర్వాత కాగ్నిజెంట్ వచ్చింది. రాబోయే నాలుగేళ్లలో 20లక్షల ఉద్యోగాల కల్పనే కూటమి ప్రభుత్వ లక్ష్యం. అభివృద్ధిలో రాష్ట్రాలతోపాటు దేశాలతో పోటీ పడుతున్నాం. మా కృషి ఫలితంగా 2014 నుంచి 24 వరకు జరిగిన ఎంఓయుల కంటే 14నెలల్లో జరిగిన ఒప్పందాలే ఎక్కువ. రాష్ట్రాభివృద్ధి కోసం పట్టుదలతో పనిచేస్తున్నాం.

## యువతకు ఉద్యోగాల కోసమే కంపెనీలకు భూములు

మేము భారతీ సిమెంట్స్, హెరిటెజ్‌కు భూములు ఇవ్వలేదు, యువతకు ఉద్యోగాలు ఇచ్చే టిసిఎస్, కాగ్నిజెంట్స్, డాటా సెంటర్ లకు ఇచ్చాం, ఎస్ఐపిబి పెట్టి మూడురోజుల్లో కేబినెట్ కు తెచ్చి ఐటి సంస్థలకు అనుమతులు ఇచ్చాం. ఎపికి పెట్టుబడులు రావాలి, 2029కల్లా ఉద్యోగాలు ఇవ్వాలన్న కండీషన్ తో భూములిచ్చాం. ప్రధాని మోడీజీ నుంచే మాకు 99 పైసలకు భూములు కేటాయించే ఐడియా వచ్చింది. మోడీ గుజరాత్ సిఎంగా ఉన్నపుడు పశ్చిమ బెంగాల్ అంగీకరించకపోతే టాటా మోటార్స్ నానో పరిశ్రమకు తక్కువ ధరకు భూములు ఇచ్చారు. సుప్రీంకోర్టు ఆ నిర్ణయం కరెక్టు అని చెప్పింది, వేలకోట్ల భూములు కట్టబెడుతున్నామని ఆరోపణలు చేసేవారు గత ప్రభుత్వంలో ఒక్క ఎకరం ఎందుకు అమ్మలేకపోయారు? లులూకి ఇచ్చిన భూమి ఆక్షన్‌కు పెడితే గతంలో ఒక్కడూ ముందుకు రాలేదు. వాళ్ల మాటవింటే రాష్ట్రం నష్టపోతుంది. పెట్టుబడుల కోసం అహర్నిశలు కష్టపడుతున్నాం. 1995లో కంప్యూటర్ అన్నం పెడుతుందా అని హేళన చేశారు. సైబర్ టవర్స్ నిర్మాణం తర్వాత హైదరాబాద్ రూపురేఖలు మారాయి. హాస్పిటాలిటీ, రిటైల్ రంగంలో మాగ్జిమమ్ జాబ్స్ వస్తాయి. రాబోయే అయిదేళ్లలో రాష్ట్రంలో 50వేల హొటల్ రూమ్ లు రావాలని సిఎం డైరక్షన్ ఇచ్చారు. విశాఖ, తిరుపతి, కర్నూలు, అమరావతి, కాకినాడ, రాజమండ్రిలో పెద్దఎత్తున హొటల్స్ రాబోతున్నాయి. ఉద్యోగాల కల్పనే మా ప్రభుత్వ లక్ష్యం. రాష్ట్రంలో గత14నెలల్లో పెద్దఎత్తున ఎంఎస్ఎంఇ పరిశ్రమల రిజిస్ట్రేషన్స్ జరిగాయి. త్వరలోనే ప్రోత్సాహకాలు విడుదల చేస్తాం. ఎంఎస్ ఎంఇల కోసం ఒక ప్రత్యేక మోడల్ వర్కవుట్ చేయమని ముఖ్యమంత్రి చెప్పారు. ఒక నెలలో ఆ మోడల్‌ను కేబినెట్ ముందుకు తెస్తాం మంత్రి లోకేష్ తెలిపారు.

## ప్రభుత్వాల కొనసాగింపుతోనే అభివృద్ధి

రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే ప్రభుత్వ కొనసాగింపు అవసరం. ప్రభుత్వ కొనసాగింపువల్ల స్థిరమైన పాలసీలు కొనసాగి ఇన్వెస్టర్లకు నమ్మకం కలిగి పెట్టుబడులు వస్తాయి. 2014–19 నడుమ అయిదేళ్లలో రాష్ట్రానికి ఎన్నో కంపెనీలు తెచ్చాం, ఆ తర్వాత వచ్చిన వైసిపి ప్రభుత్వం ఆ కంపెనీలన్నింటినీ తరిమేసింది. ఇప్పుడు మేం పెట్టుబడుల కోసం వెళితే మళ్లీ వారు రారని గ్యారంటీ ఇస్తారా అని అడుగుతున్నారు. కేంద్రంలో మూడువిడతలుగా ఒకే ప్రభుత్వం ఉండటం వల్ల దేశం శరవేగంగా అభివృద్ధి చెందుతోంది. వికసిత్ భారత్ నినాదంతో 20147నాటికి 30 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ లక్ష్యంగా మోడీజీ పనిచేస్తున్నారు. మేం 2.4 ట్రిలియన్ డాలర్ల లక్ష్యంగా పనిచేస్తున్నాం. ఒకే ప్రభుత్వం ఉండటం వల్లే చైనా, సింగపూర్ వంటి దేశాలు అభివృద్ధి సాధించాయి.

## రాష్ట్రాభివృద్ధికి రోడ్ సింగపూర్ రోడ్ మ్యాప్

సింగపూర్ పర్యటన సందర్భంగా మేము అక్కడ ఒక మంత్రిగారిని కలిశాక ఆయన ఫేస్ బుక్‌లో పోస్టు పెట్టారు. 2019లో ఏకపక్షంగా ఒప్పందాలు రద్దుచేశారని అందులో వాపోయారు. విజన్ లేని వ్యక్తి కనీసం మంత్రిగా పనిచేయని వ్యక్తి సిఎం కావడం వల్లే రాష్ట్రం గత అయిదేళ్లలో తీవ్రంగా నష్టపోయింది. జగన్ తన హయాంలో నీకెంత, నాకెంత అని తప్ప, పరిశ్రమలు, పెట్టుబడుల గురించి ఆలోచించలేదు. గత ప్రభుత్వంలో పరిశ్రమలు పొరుగు రాష్ట్రాలకు వెళ్తుంటే బాధపడ్డాం. వేధింపులు తాళలేక అమర్ రాజా, హెరిటేజ్ కూడా పొరుగురాష్ట్రాల్లో పెట్టుబడులు పెట్టాయి. సింగపూర్ పారిశ్రామికవేత్తలతో జరిగిన చర్చల్లో చంద్రబాబు గారు మేము మీతో ఉన్నాం, కలసికట్టుగా పనిచేద్దామని భరోసా ఇచ్చారు, రాష్ట్రానివృద్ధి కోసం అద్భుతమైన రోడ్ మ్యాప్, ఫ్రేమ్ వర్క్ ఏర్పాటుచేశామని భరోసా చెప్పారు. అమరావతితోపాటు ఎస్ఇజడ్ లు, పోర్టుల్లో రాష్ట్రవ్యాప్తంగా పెట్టుబడులు పెడతామని వారు చెప్పారు. ప్రతి పారిశ్రామిక విప్లవం ఉద్యోగాలను సృష్టిస్తుంది. ఏదేశం మార్పునకు సిద్ధంగా ఉంటుందో ఆ దేశం ఎక్కువ ఉద్యోగాలను సాధిస్తుంది. అందుకే కరిక్యులమ్‌లో ఎఐ అండ్ ఎంఎల్ ఉండాలని ఉన్నత విద్య చైర్మన్‌కు స్పష్టంగా చెప్పాం, క్వాంటమ్ కంప్యూటింగ్ తెస్తున్నాం. 1995లో ఒక్క సైబర్ టవర్ తో హైదరాబాద్ లో ఐటి రెవెల్యూషన్ మొదలైంది. ఈరోజు మైక్రోసాఫ్ట్, ఐఎస్ బి వంటి ప్రఖ్యాత సంస్థలన్నీ అక్కడకు వచ్చాయి. చంద్రబాబు ముందు చూపువల్లే హైదరాబాద్ అంతలా అభివృద్ధి చెందింది.

## సింగపూర్ ముందుచూపు అద్భుతం

టువాస్ పోర్టుకు వెళ్లినపుడు అక్కడ టెక్నాలజీ చూసి ఆశ్చర్యపోయాం. 2040నాటికి మిగిలిన అన్నిపోర్టులను మూసేసి టువాస్ పోర్టునుంచే జలరవాణా కార్యకలాపాలు నిర్వహించాలని వారు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నాం. సింగపూర్‌కు స్వాతంత్రం వచ్చాక లీక్వానీ గారు అక్కడి అధికారులను చైనా, ఇతరదేశాలు పంపి అధ్యయనం చేశారు. రాష్ట్రంలో కూడా ఐఎఎస్, ఐపిఎస్ లలో కెపాసిటీ బిల్డింగ్ చేయాల్సి ఉంది. వేగవంతమైన అభివృద్ధి కోసం సెక్టార్ వైజ్ ట్రైనింగ్ చేయాలని సింగపూర్ అధికారులు మాకు రోడ్ మ్యాప్ ఇచ్చారు. ఇతర రాష్ట్రాలు, దేశాల నుంచి ఎంతో నేర్చుకోవాల్సింది ఉంది, రాష్ట్రాన్ని నెం.1 చేయడమే మా లక్ష్యం.

## సెప్టెంబర్ లో విశాఖకు టిసిఎస్!

ఈ ఏడాది సెప్టెంబర్‌లో విశాఖపట్నంలో టిసిఎస్ కార్యకలాపాలు ప్రారంభమవుతాయి. అక్టోబర్‌లో కాగ్నిజెంట్ వస్తుంది. ఎపి బ్రాండ్ తరువాయి 6లో..

# ఐదేళ్లలో రూ.45వేల కోట్ల పెట్టుబడులు!

5వ పేజీ తరువాయి..

దెబ్బతీయడానికి ప్రయత్నించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన సిఎం గారు సింగపూర్ నుంచే ఆదేశాలు ఇచ్చారు. తప్పుడు ప్రచారం వల్ల స్టార్టప్ కంపెనీలకు అనుమానాలు వస్తాయి. అటువంటి వారిపై కఠినంగా వ్యవహరిస్తాం. ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. గతంలో ఆర్ బిఐ, సెబీకి మెయిల్స్ పంపారు, ఇప్పుడు  సింగపూర్ లో మినిస్టర్స్, సెక్రటరీలకు పంపారు, నిన్న కోర్టులో కేసు వేశారు. అయితే చంద్రబాబు గురించి సింగపూర్ ప్రభుత్వానికి తెలుసు. అందుకే వారి ఫిర్యాదులను పక్కన బెట్టారు. బాబు అంటే సింగపూర్ ప్రభుత్వానికి ఎనలేని గౌరవం. గతంలో వారు లీక్వాని , ఎస్ఆర్ నాథన్ ఫెలోషిప్ లకు సిఎంగారిని ఆహ్వానించారు. భూముల విషయంలో వైసిపి నాయకులు చెప్పినట్లు చేస్తే హెచ్ సిఎల్ వచ్చేది కాదు, ఈరోజు అక్కడ 4,500 మంది పనిచేస్తున్నారు. పరిశ్రమలకు సంబందించి మేం సరైన నిర్ణయమే తీసుకున్నాం. శంషాబాద్  ఎయిర్ పోర్టుకు 5వేల ఎకరాలు ఎందుకు అని ఆనాడు ప్రశ్నించారు. ఈరోజు భారత్ లోనే బెస్ట్ ఎయిర్ పోర్టుగా హైదరాబాద్ తయారైంది. వందేళ్లకు సరిపడా విస్తరించే అవకాశం కూడా ఉంది. ప్రస్తుతం ఉన్న ఎయిర్ పోర్టు సరిపోకపోవడంతో బెంగుళూరులో రెండో ఎయిర్ పోర్టు కడుతున్నారు. ముందుచూపుతో ఆలోచించి చంద్రబాబు సిఎంగా ఉన్నపుడు హైదరాబాద్ లో అవుటర్ రింగ్ రోడ్డు, మెట్రో డిజైన్ చేశారు, బాబు తర్వాత వచ్చిన ముఖ్యమంత్రులు వాటిని కొనసాగించారు, అదే హైదరాబాద్ అదృష్టం, జగన్ మాదిరిగా అక్కడ అడ్డుపడలేదు, జగన్ లాంటి నాయకుడు ఉండటం మన రాష్ట్ర దౌర్భాగ్యం.

### పెట్టెల లెక్క జగన్ కే బాగా తెలుసు!

లిక్కర్ కుంభకోణంలో పెద్దఎత్తున డబ్బు పట్టుబడటంపై విలేకరుల ప్రశ్నలకు మంత్రి లోకేష్ స్పందిస్తూ... ఇందులో ఎంతమొత్తంలో చేతులు మారాయో జగన్ ను అడిగితే లెక్కలు ఇస్తారు. ఏ పెట్టెలో ఎంత డబ్బు పడుతుందో ఆయనకు బాగా తెలుసు. గత ప్రభుత్వ హయాంలో అమాయకుల ప్రాణాలు బలిగొన్న కల్తీ మద్యంపై పోరాడాం. కూటమి ప్రభుత్వం వచ్చాక పారదర్శకమైన పాలసీ తెచ్చాం. లిక్కర్ కుంభకోణంలో నగదుతోపాటు పలు ఎకౌంట్లకు చెక్ ద్వారా డబ్బులు వెళ్లినట్లు స్పష్టమైన ఆధారాలు ఉన్నాయి. దేశంలో ఎక్కడైనా లిక్కర్ కంపెనీ 400 కోట్ల బంగారం కొంటుందా, లిక్కర్ బంగారంతో తయారుచేస్తారా? అవినీతి సొమ్ముతో కూడా అద్భుతమైన ఇన్వెస్టిమెంట్ చేయవచ్చని నిరూపించారు. క్రిమినలైజేషన్ ఆఫ్ పాలిటిక్స్ కు ఇదొక గొప్ప ఉదాహరణ. అదాన్ డిస్టిలరీ నుంచి పిఎల్ ఆర్ కంపెనీకి డబ్బులు వెళ్లింది, అక్కడ నుంచి జగన్ కు వెళ్లింది. డబ్బు తమ ఎకౌంట్ కు వచ్చిన మాట నిజం కాదని పెద్దిరెడ్డిని చెప్పమనండి. పిఎల్ఆర్ సంస్థ ఒక అవినీతి కంపెనీ. లిక్కర్ కంపెనీ నుంచి పిఎల్ ఆర్ కు ఎందుకు డబ్బు వెళ్లింది అని నేను సూటిగా ప్రశ్నిస్తున్నా. పెద్దిరెడ్డిపై వ్యక్తిగత కక్ష ఉంటే 2014 నుంచి 19 నడుమ బయట తిరిగే వారా? తప్పు చేశారు కనుకే ఇప్పుడు చర్యలు తీసుకుంటున్నాం.

### ఎమర్జెన్సీ పరిస్థితులుంటే బయట తిరగగలరా?

రాష్ట్రంలో ఎమర్జెన్సీ పరిస్థితులు ఉన్నాయన్న జగన్ వ్యాఖ్యలపై లోకేష్ స్పందిస్తూ... అటువంటి పరిస్థితులే ఉంటే జగన్ బయట తిరిగే వారా? స్వేచ్ఛగా హెలీకాప్టర్ లో తిరుగుతున్నారు, ఆయనకు పూర్తిస్థాయిలో భద్రత కల్పిస్తున్నాం. నెల్లూరు జగన్ పర్యటించే ప్రాంతంలో కన్ స్ట్రక్షన్ జరుగుతుంటే మట్టితీశారు, దానిని మాపై మాపై ఎలా రుద్దుతారు? అనంతపురం పర్యటన సమయంలో వైసిపి వాళ్లు హెలీకాప్టర్ అద్దం పగులగొడితే 16లక్షల నష్టమొచ్చిందని అద్దెకు ఇచ్చిన సంస్థ వాపోయింది. మాజీ సిఎం బయటకు వెళితే 3వేలమందిపోలీసులను వినియోగిస్తున్నాం. సిఎం వెళ్లినా అంత భద్రత లేదు. ఈరోజు కూడా నెల్లూరు పర్యటనలో వైసిపివాళ్లు పోలీసులను కొట్టారు, మేం పోలీసులు లేకుండా చేస్తే జగన్ ఎక్కడికైనా వెళ్లగలరా? మేం ఆయన మాదిరిగా సొంత కార్యకర్తలను చంపలేదు. తల్లిపైన కేసు గెలిచాక సంబరాలు చేసుకునే ఏకైక కొడుకు జగనే మాత్రమే.

తల్లి, చెల్లిపైనా ఎవరైనా కేసు పెడతారా? 2021లో వారికి ఇచ్చిన గిఫ్ట్ డీడ్ ను లాగేసుకున్న నాయకుడు ఆయన. తల్లికి, చెల్లికి న్యాయం చేయలేనివాడు రాష్ట్రంలో మహిళలకు ఏం న్యాయం చేస్తారు? రాజ్యాంగం అందరికీ తిరిగే స్వేచ్ఛ ఇచ్చింది. అంబేద్కర్ రాజ్యాంగాన్ని మేం అమలుచేస్తున్నాం. జగన్ పర్యటనకు వెళ్లినపుడు పోలీసులు క్రౌడ్ ను రెగ్యులేట్ చేస్తున్నారు, ఆయనపై జనం పడితే మళ్లీ మాకు సెక్యూరిటీ ఇవ్వలేదని చెబుతారు. మందు, డబ్బు ఇచ్చి జనాన్ని వారి కార్యక్రమాలకు తోలుతున్నారు. గతంలో సత్తెనపల్లి పర్యటన సందర్భంగా జగన్ కారుకింద పడి ఒక వ్యక్తి చనిపోయారు, ఒకరు గుండెపోటుతో మరణించారు, అంబులెన్స్ లో చిక్కుకొని మరొకరు చనిపోయారు. అటువంటివి జరగకుండా రెగ్యులేట్ చేస్తే తప్పు ప్రభుత్వానిది అంటారు. జగన్ లా మేం గేట్లకు తాళ్లు కట్టడం లేదు. చంద్రబాబు ఇంటిచుట్టూ 144వ సెక్షన్ అమలు చేయడం లేదు. నేను తరచూ ప్రజాదర్బార్ నిర్వహిస్తున్నా.  ప్రతిదీ సహచరులతో చర్చించి నిర్ణయం తీసుకుంటున్నాం. తప్పులుంటే సరిచేసుకుంటాం. చట్టాన్ని ఎవరు ఉల్లంఘించినా కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది. చంద్రబాబుతో సహా మా ప్రభుత్వంలో ఎవరూ చట్టాన్ని ఉల్లంఘించరు.

### రాజకీయ ప్రయోజనాల కోసమే బనకచర్లపై రాద్ధాంతం

బనకచర్ల ప్రాజెక్టుపై తెలంగాణా నేతల ఆరోపణలపై మంత్రి లోకేష్ స్పందిస్తూ... కాళేశ్వరం ప్రాజెక్టుకు మేం ఏనాడు అడ్డుపడలేదు. సముద్రంలోకి వెళ్లే మిగులు జలాలను మేం లిఫ్ట్ చేసుకుని ఉపయోగించుకుంటే తప్పేంటి? మిగులు జలాలను రాయలసీమకు తీసుకువెళ్తే వారికి ఇబ్బంది ఎందుకు? ఆ మాటకొస్తే రెగ్యులేటరీ కమిటీ అప్రూవల్ లేకుండా కాళేశ్వరం ఎలా కట్టారు? కొందరు రాజకీయ స్వార్థం కోసం ప్రాంతీయ విద్వేషాలు రెచ్చగొట్టి తెలుగువారి మధ్య చిచ్చు పెట్టేందుకు ప్రయత్నిస్తున్నారు. తెలంగాణాలో పెట్టుబడులను మేం ఏనాడైనా అడ్డుకున్నామా? తెలుగువారి కోసం పుట్టిన పార్టీ తెలుగుదేశం పార్టీ. తెలుగువారు నెం.1గా ఉండాలన్నదే మా లక్ష్యం. తెలుగువారి సంక్షేమం కోసమే ఎన్టీఆర్ టిడిపిని స్థాపించారు. రాజకీయాల కోసం ప్రాంతీయ విద్వేషాలు రెచ్చగొట్టడం సరికాదు. బనకచర్ల ప్రాజెక్టు ప్రతిపాదించింది ఎపి భూభాగంపైన. అక్కడొక రూల్, ఇక్కడొక రూలా? ఆంధ్రకు ఒకనీతి, తెలంగాణాకు ఒక నీతా? తెలంగాణా నీళ్లు మేం తీసుకుంటున్నామా? బనకచర్లపై పూర్తిస్థాయి చర్చ జరగాలని మేం కోరుకుంటున్నాం. నదుల అనుసంధానం అత్యవసరం. నీళ్లకోసం యుద్ధాలు జరుగతున్నాయి. మేము ఎవరి నీళ్లను దోచుకోవడం లేదు. గోదావరి దేవుడిచ్చిన వరం. కృష్ణా వరద నీరు తరలించి 80శాతం రిజర్వాయర్లను నింపాం. లైనింగ్ చేసి రాయలసీమకు నీళ్లు తీసుకెళ్లాం. అది మా కమిట్ మెంట్. 94శాతంతో ప్రజలు మాకు మ్యాండేట్ ఇచ్చారు.  ప్రతిఏటా వందల టిఎంసిల నీరు సముద్రంలోకి వెళ్తుంది. మిగులు జలాలు ఉన్నపుడే లిఫ్ట్ చేస్తాం. తెలుగు వారి ప్రయోజనాల కోసం తెలంగాణాతో  కలసి పనిచేస్తామని చెప్పాం, తప్పేముందని మంత్రి లోకేష్ అన్నారు.

# అర్హులందరికీ పింఛన్లు అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

- కడియం సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో మంత్రి కొండపల్లి
- కొత్తగా మంజూరైన పెంచన్ల పత్రాలు పంపిణీ





**కడియం, జూలై 31(ఎల్లో సింగం):** ఎన్టీఆర్ భరోసా పథకం కింద సామాజిక భద్రతా పింఛన్లు అర్హులైన వారందరికీ అందిస్తున్నామని రాష్ట్ర సూక్ష్మ, చిన్న మరియు మధ్యతరహా పరిశ్రమల, సెర్ప్, ఎన్.ఆర్.ఐ సాధికారత శాఖా మంత్రి కొండపల్లి శ్రీనివాస్ అన్నారు. రాజమహేంద్రవరం రూరల్ నియోజకవర్గం మండల కేంద్రమైన కడియం లో గురువారం జరిగిన సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలోమంత్రి కొండపల్లి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా  ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి స్థానిక నేతలతో కలిసి మంత్రి కొండపల్లి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఏడాది పానలో  ప్రభుత్వ కార్యక్రమాలు వివరించి, ఏడాదిలో ఏం చేశారో, భవిష్యత్తులో ఏం చేస్తారో అనే అంశాలను ప్రజలకు వివరించారు. కరపత్రాలు పంచుతూ ఇంటింటికి తిరిగారు, సమస్యలు అడిగి తెలుసుకుని పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

అనంతరం స్థానిక పంచాయతీ కార్యాలయం వద్ద ఏర్పాటుచేసిన సభలో మంత్రి కొండపల్లి ఎమ్మెల్యే గోరంట్ల చేతుల మీదుగా కొత్తగా మంజూరైన వితంతు (సౌజ్) పింఛన్లు పత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ  పింఛను తీసుకుంటున్న భర్త చనిపోతే భార్యకు పింఛన్ ఇచ్చే విధానాన్ని గత వైకాపా ప్రభుత్వం విస్మరించిందన్నారు. కూటమీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఈ విధానాన్ని అమలు చేసేందుకు నిర్ణయం తీసుకుందన్నారు. ఈ నేపథ్యంలో 2019 నుంచి 2024 అక్టోబర్ మధ్య భర్తను కోల్పోయిన వితంతు పించను కోసం వేచి చూస్తున్న మహిళలకు ఈ పింఛు అందిస్తున్నామని తెలిపారు.ఐదేళ్ల పాలనలో జగన్ దోచుకోవడం దాచుకోవడం తప్ప చేసిందేమీ లేదని అన్నారు. వైఎస్సార్సీపీ పాలనకు కూటమి ప్రభత్వానికి ఉన్న వ్యత్యాసాన్ని ప్రజలు తెలుసుకుంటున్నారని తెలిపారు.

ఐదేళ్ల క్రితం రాష్ట్రంలో దురదృష్టకర పాలనను చూశామని  జగన్ పాలనలో రాష్ట్రానికి కొత్త పరిశ్రమలు రాకపోగా  ఉన్న పరిశ్రమలు పక్క రాష్ట్రాలకు పోయాయని తెలిపారు. అయితె ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, నారా లోకేష్ నాయకత్వంలో కూటమి ప్రభుత్వం కృషితో రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు కంపెనీలు ముందుకు వస్తున్నాయని తెలిపారు.

ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి మాట్లాడుతూ జగన్ మోహన్ రెడ్డి రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని చిన్నాభిన్నం చేసి, అప్పుల పాలు చేశారని తెలిపారు. ప్రజా సమస్యలను ప్రస్తావించిన వారిపై దాడులకు దిగారని విద్యంసంతో రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఎలా ఉన్నప్పటికీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం అభివృద్ధి దిశగా అడుగులు వేస్తుందన్నారు.

అలానే నియోజకవర్గ వ్యాప్తంగా ప్రాధాన్యత ప్రకారం ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు ఆయన చెప్పారు. అంతకుముందుగా మహిళా సంఘాల ఆధ్వర్యంలో తయారుచేసిన ఉత్పత్తులను మంత్రి కొండపల్లి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మోసగంటి సత్యవతి, ఎంపీపీ వెలుగుబంటి ప్రసాద్, మండల టిడిపి అధ్యక్షులు వెలుగుబంటి నాని,టిడిపి వైద్య విభాగ ప్రధాన కార్యదర్శి గోరంట్ల రవి రామ్ కిరణ్, ఎమ్మార్ పాలెం సర్పంచ్ అన్నదేవుల చంటి,రాష్ట్ర తెలుగు రైతు ఉపాధ్యక్షులు మార్గాని సత్యనారాయణ,ఏఎంసీ చైర్మన్ మార్ని వాసుదేవ్,వైస్ చైర్మన్ బోడపాటి గోపి, టూరిజం కార్పొరేషన్ డైరెక్టర్ వాసిరెడ్డి రాంబాబు, రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి మజ్జి పద్మ,యర్ర వేణుగోపాల రాయుడు, రూరల్ బిజెపి ఇంచార్జ్ ఆకుల శ్రీధర్,మండల జనసేన పార్టీ అధ్యక్షులు ముద్రగడ జమ్మి, ఆదిమూలం సాయి బాబా, చిలుకూరి ప్రభాకర్,గెడ్డం శివ, నాగిరెడ్డి రామకృష్ణ,జంగా వినోద్, డ్వాక్రా పిడి ఎన్ వి వి ఎస్ మూర్తి, ఎంపిడిఓ కె.రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# ఇచ్చిన మాట ప్రకారం మరో హామీ నెరవేరుస్తున్నారు

## ఆగస్టు 2న అన్నదాత -సుఖీభవ అమలుపై ఎమ్మెల్యే దగ్గుపాటి హర్షం

**-సీఎం చంద్రబాబు సింగపూర్ పర్యటన రాష్ట్రానికి ఎంతో మేలు చేయనుంది**

**-ఏపీకి ముఖ్యమంత్రి చంద్రబాబే ఒక బ్రాండ్ అన్న దగ్గుపాటి**

అనంతపురం 31 జూలై ఎల్లో సింగం

కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన మాట ప్రకారం మరో కీలకమైన హామీని నెరవేర్చబోతోందని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు. అన్నదాత సుఖీభవ పథకాన్ని ఆగస్టు 2వ తేదీ నుంచి అమలు చేస్తుండటంపై ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. రైతు కుటుంబం నుంచి వచ్చిన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రైతుల కష్టాలు ఏంటో తెలుసన్నారు.ఇప్పటికే వ్యవసాయాన్ని ప్రోత్సహిం చేందుకు ఎన్నో రకాల కార్యక్రమాలు చేపట్టారన్నారు. గత ప్రభుత్వం బకాయిలు పెట్టిన వాటిని కూడా ముఖ్యమంత్రి చంద్రబాబు చెల్లించా రన్నారు. ఇప్పుడు ఆగస్టు 2వ తేదీన అన్నదాత సుఖీభవ పథకం ద్వారా దాదాపు 46 లక్షల మంది రైతులకు సంవత్సరానికి 20000 రూపాయలు గాను మొదటి విడతగా వారి అకౌంట్లో 7 వేల రూపాయలు నిధులు జమ చేయడం జరుగుతుందన్నారు. ప్రస్తుతం ఖరీఫ్ సీజన్ నడుస్తున్న నేపథ్యంలో రైతులకు ఇది ఎంతగానో ఉపయోగపడుతుందనిఆయన అభిప్రాయ పడ్డారు. అన్నదాత సుఖీభవ పథకాన్ని అమలు చేస్తున్నందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు, వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడులకు ధన్యవాదాలు తెలియజేశారు.

**సింగపూర్ పర్యటన విజయవంతం పై ఎమ్మెల్యే దగ్గుపాటి హర్షం**

బ్రాండ్ ఏపీ ప్రమోషన్‌లో భాగంగా రాష్ట్రానికి పెట్టుబడులు ఆకర్షించడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు చేపట్టిన సింగపూర్ పర్యటన విజయవంతం పై ఎమ్మెల్యే దగ్గుపాటి హర్షం వ్యక్తం చేశారు. జులై 26వ తేదీన సింగపూర్‌కు సీఎం చంద్రబాబు, మంత్రులు నారా లోకేష్, టీజీ భరత్, నారాయణతో పాటు పలువురు ఉన్నతాధికారులు సింగపూర్ పర్యటనకు వెళ్లారు. సింగపూర్ దేశాధ్యక్షుడితో సీఎం చంద్రబాబు సమావేశమయ్యారు. అలాగే పలు దిగ్గజ సంస్థల ప్రతినిధులు, కంపెనీ సీఈఓలు, పారిశ్రామికవేత్తలతో ఆయన ప్రతినిధి బృందం వరుసగా సమావేశాలు నిర్వహించి ఏపీని ప్రమోట్ చేశారని అన్నారు. ఆ క్రమంలో పెట్టుబడులు పెట్టేందుకు రాష్ట్రంలో ఉన్న అవకాశాలు, వనరులు, ప్రభుత్వం ఇస్తున్న రాయితీలు, పారిశ్రామిక పాలసీ, భూమి లభ్యత తదితర అంశాలను వారికి సీఎం చంద్రబాబు ఉదాహరణగా వివరించి పెట్టుబడిదారులను ఆకర్షించారన్నారు. ఈ పర్యటన వలన ఏపీలో ఉన్న వనరుల గురించి సింగపూర్ ప్రతినిధులకు అర్థమయ్యేలా చేసిందన్నారు. కచ్చితంగా ఇక్కడ పెట్టుబడులు పెడితే ప్రభుత్వ సహకారం ఎలా ఉంటుందన్నది కూడా ముఖ్యమంత్రి చంద్రబాబు వివరించారన్నారు. ఈ పర్యటన నేపథ్యంలో ఏపీకి భారీగా పెట్టుబడులు వచ్చే అవకాశం ఉందన్నారు. భారీగా పెట్టుబడులు వచ్చే అవకాశం ఉందన్నారు. ముఖ్యమంత్రి



చంద్రబాబు ఏపీకి ఒక బ్రాండ్ అని.. మంత్రి నారా లోకేష్ కూడా రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకురావడంలో విశేషంగా కృషి చేస్తున్నారని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పేర్కొన్నారు.

# 'బంధం వృద్ధాశ్రమం"లో నూతన భవన విస్తరణ కార్యక్రమం

గోసాల, 31 జూలై ఎల్లో సింగం

వాసవ్య మహిళా మండలి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న "బంధం వృద్ధాశ్రమం" లోని నూతన భవన విస్తరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా శ్రీనివాసరావు, గోసాల గ్రామ పంచాయితి సర్పంచ్ పాల్గొన్నారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం వృద్ధాశ్రమాలు రోజు రోజు కు పెరిగిపోవడం బాధాకారం అని డబ్బు సంపాదించే వ్యామోహంలో తల్లిదండ్రుల బాగోగులు చూడకుండా, స్వయంగా వారే వృద్ధాశ్రమాలలో చేర్పించడం మనం చూస్తున్నాం అని కాని యువత ఒకసారి పునం పరిశీలించుకోవాలని, వయస్సు పైబడ్డవారికి కావలసింది ప్రేమతో పలకరింపు, కాస్త సమయం వారితో గడపడమేనని ఆయన అన్నారు. అనంతరం వాసవ్య మహిళా మండలి నిర్వహిస్తున్న వృద్ధాశ్రమం గురించి మాట్లాడుతూ ఇక్కడున్న మామ్మలు బొమ్మలు లా ఉన్నారని, బామ్మలను చూస్తే తెలుస్తుంది వీరు ఎంత ఆనందంగా, ఆరోగ్యంగా ఉన్నారని, గతం లో




వీరి జీవితంలో జరిగిన బాధలను మరచి జీవితాన్ని కొనసాగిస్తున్నారని ఆయన అన్నారు. వాసవ్య వారు చేస్తున్న సేవలు చిరస్మరణీయమని ఆయన కొనియాడారు.అనంతరం వాసవ్య మహిళా మండలి అధ్యక్ష్యులు డాక్టర్ బి.కీర్తి మాట్లాడుతూ తొలుత ఈ వృద్ధాశ్రమం అనేక మంది దాతల ద్వారా నిర్వహించామని ఇప్పుడు యస్.బి.ఐ పౌండేషన్ సహకారంతో 1.5 కోట్లతో భవన ఆధునికీకరణ జరిగిందని ఇప్పుడు మామ్మలు ఎంతో సౌకర్యవంతంగా జీవితాన్ని గడుపుతున్నారని ఆమె అన్నారు. ఇలా సేవలు అందించిన, అందిస్తున్న ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలని ఆమె అన్నారు.అనంతరం డాక్టర్ పి. దీక్ష, వాసవ్య మహిళా మండలి ఉపాధ్యక్షులు మాట్లాడుతూ మామ్మలను వెన్నునొప్పి,అనంతరం డాక్టర్ పి. దీక్ష, వాసవ్య మహిళా మండలి ఉపాధ్యక్షులు మాట్లాడుతూ మామ్మలను వెన్నునొప్పి, ఇతర సమస్యలు లేకుండా సౌకర్యంగా నిద్రపోవడానికి ఒక్కొక్కరికి 40 వేల రూపాయలు ఖర్చు చేసి మంచాలను ఏర్పాటు చేయడమైందని, ఎప్పటికప్పుడు ప్రత్యేక హెల్త్ క్యాంపు ల ద్వారా వీరి ఆరోగ్య పరిరక్షణ చేయడం జరుగుతుందని డాక్టర్ మెరోజ్, డాక్టర్ అభినయ లు దీని బాధ్యతను తీసుకున్నారని ఆమె అన్నారు.అనంతరం సంస్థ కార్యదర్శి జి.రశ్మి మాట్లాడుతూ వాసవ్య మహిళా మండలి ద్వారా ఎన్నో కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని దీనికి సహకారాన్ని చేయూతను అందిస్తున్న ప్రతి ఒక్కరికి ధన్యవాదాలని ఆమె అన్నారు.ఈ కార్యక్రమంలో వాసవ్య మహిళా మండలి కార్యనిర్వాహక సభ్యులు డాక్టర్ సరస్వతి అయ్యంగార్, టి.సుభాషిని, విజయ మరియు వాసవ్య మహిళా మండలి కార్యకర్తలు పాల్గొన్నారు.

# వైభవోపేతంగా గుడిమెట్ల శ్రీ ద్వారకా కళ్యాణ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం

/చందర్లపాడు మండలం : 31 జూలై ఎల్లో సింగం

మండలం లోని గుడిమెట్ల శ్రీ ద్వారకా కళ్యాణ వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణ మహోత్సవం లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య పాల్గొని, వేద పండితుల ఆశీర్వచనం పొందారు. వేద మంత్రోచ్ఛరణలు మరియు మంగళ వాయిద్యాల నడుమ జరిగిన ఈ కళ్యాణోత్సవం భక్తులకు ఆధ్యాత్మిక వాతావరణాన్ని అందించింది. తంగిరాల సౌమ్య వారు ఈ సందర్భంగా జరిగిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని, భక్తులతో కలిసి స్వామి వారి కృపాకటాక్షాలను అందుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ, శ్రీ ద్వారకా కళ్యాణ వెంకటేశ్వర స్వామి వారి విశేషతను గురించి వివరించారు. "శ్రీ వెంకటేశ్వర స్వామి భక్తుల కోర్కెలను తీర్చే కల్పవృక్షం, కష్టాలను తొలగించే కామధేనువు. ఈ పవిత్ర కళ్యాణ మహోత్సవం భక్తుల మనస్సులో ఆధ్యాత్మిక శాంతిని, సౌభాగ్యాన్ని నింపుతుంది. స్వామి వారి దివ్య మంగళ స్వరూపం ఈ ప్రాంత ప్రజలకు సదా రక్షణగా నిలుస్తుంది," అని ఆమె పేర్కొన్నారు.అనంతరం, అన్నదాన కార్యక్రమంలో విశేష సంఖ్యలో పాల్గొన్న భక్తులకు స్వామి వారి తీర్థప్రసాదాలు అందించబడ్డాయి. ఈ కార్యక్రమం గుడిమెట్లలో ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది, సౌమ్య భక్తిపూర్వక పాల్గొనడం భక్తులకు స్ఫూర్తినిచ్చింది. ఈ కార్యక్రమంలో లాల్ బహుదూర్ లెఫ్ట్ కెనాల్ ప్రాజెక్టు కమిటీ చైర్మన్ కోట వీరబాబు, గ్రామ సర్పంచ్, భక్తులు మహిళలు స్థానికులు గ్రామస్తులు కూటమినేతలు తదితరులు పాల్గొన్నారు.





## హజ్ యాత్ర -2026 కు దరఖాస్తు గడువు పెంపు

**-ఆగస్టు 7 వ తేదీ వరకు ఆన్ లైన్ దరఖాస్తు పొడిగింపు**

**-ఏపీ మైనారిటీ సంక్షేమ, న్యాయశాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్**

అమరావతి,

హజ్ యాత్ర కోసం హజ్ కమిటీ ఆఫ్ ఇండియా హజ్-2026 కు ఆన్‌లైన్ దరఖాస్తు నమోదు గడువు ను ఆగస్టు 7 వ తేదీ వరకు పొడిగించినట్లు రాష్ట్ర మైనారిటీ సంక్షేమ, న్యాయశాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ అమరావతిలో గురువారం విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు.హజ్ యాత్ర కోసం దరఖాస్తులు అన్నీ ఆన్‌లైన్ ద్వారా మాత్రమే స్వీకరించడం కోసం కేంద్రహజ్ కమిటీ దేశవ్యాప్త ప్రకటన చేయడం జరిగిందని తెలిపారు.హజ్ దరఖాస్తుల ఫారమ్‌లను పూరించడానికి కేంద్ర హజ్ కమిటీ మొదట జులై 31వ తేదీ వరకు గడువు నిర్ణయించిందన్నారు.హజ్ కు వెళ్లాలనుకొని గడువులోగా ఆన్ లైన్ ద్వారా దరఖాస్తులను పూరించని ఆంధ్రప్రదేశ్ కు చెందిన యాత్రికులంతా ఆగష్టు 7వ తేదీ వరకు గడువు పెంపు సౌలభ్యంతో విజయవాడ ఎంబార్కేషన్ సెంటర్ ను మొదటి ప్రాధాన్యతగా ఎంచుకొని దరఖాస్తు చేసుకోవాలని మంత్రి కోరారు. ముఖ్యంగా ఇప్పటికే హజ్ -2026 కు దరఖాస్తు చేసుకున్న యాత్రికులందరూ కూడా ఎంబార్కేషన్ కేంద్రాల ప్రాధాన్యతలో మార్పు చేసుకుని విజయవాడ ఎంబార్కేషన్ కేంద్రాన్ని మొదటి ప్రాధాన్యతగా ఎంచుకోవాలని సూచించారు. విజయవాడ ఎంబార్కేషన్ కేంద్రం నుంచి హజ్ కు వెళ్లే యాత్రికులకు కూటమి ప్రభుత్వం మంజూరు చేసే రూ. లక్ష ఆర్థిక సాయాన్ని యాత్రికులు సద్వినియోగం చేసుకునేందుకు వీలుగా విజయవాడ కేంద్రం కు మొదటి ప్రాధాన్యత ఇచ్చి హజ్ యాత్రికులు ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోవాలని మంత్రి కోరారు. ఇకపైన గడువు పొడిగింపు ఉండదని, అందువల్ల హజ్ 2026 చేయదలచుకున్నవారు త్వరపడాలని మైనారిటీ సంక్షేమ, న్యాయ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ సూచించారు.

# కూటమి పొత్తులో మొట్టమొదట రాజీపడింది నేనే

- పదవుల పంపకం గురించి మాట్లాడుతున్న వారి కుట్రలను తిప్పి కొట్టాలి
- జనసేన, తెలుగుదేశం, బీజేపీ కనీసం 15 ఏళ్లకు పైగా కలిసే ఉంటాయి
- ఉత్తరాంధ్ర అభివృద్ధి వైపు పరుగెడుతున్న ప్రాంతం
- పవన్ కళ్యాణ్  స్వయంగా కమిటీలను నిర్ణయిస్తారు
- వైసీపీ లిక్కర్ నుంచి ల్యాండ్ వరకూ అన్నింటినీ అవినీతి మాయం చేసింది
- అనకాపల్లి కార్యవర్గం సమావేశంలో ఎమ్మెల్సీ, జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.నాగబాబు



అమరావతి, ఎల్లో సింగం ప్రతినిధి..

జనసేన, తెలుగుదేశం, భారతీయ జనతా పార్టీ కూటమి పొత్తులో రాజీపడిన మొట్టమొదటి వ్యక్తిని తానేనని, కూటమి పొత్తు ధర్మంలో భాగంగా జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆదేశించిన మరుక్షణమే అనకాపల్లి పార్లమెంట్ సభ్యుడుగా పోటీ నుంచి తప్పుకున్నట్లు జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసన మండలి సభ్యులు కె. నాగబాబు స్పష్టం చేశారు. అనకాపల్లిలో నిర్వహించిన జిల్లా జనసేన పార్టీ కార్యవర్గం సమావేశంలో నాగబాబు మాట్లాడారు. కూటమి పొత్తు ధర్మమే ప్రథమ ప్రాధాన్యతగా నడుచుకోవాల్సిన బాధ్యత మూడు పార్టీల నాయకులు, కార్యకర్తలకు ఉంటుందని పునరుద్ఘాటించారు.కూటమి ప్రభుత్వంలో పదవుల పంపకం గురించి మాట్లాడు తున్న వారి కుట్రలను తిప్పి కొట్టాలని అన్నారు. చాలామంది నేతలు ఉత్తరాంధ్రప్రాంతాన్ని వెనుక బడినప్రాంతంగా అభివర్ణి స్తారని కానీఇప్పుడుకూటమి ప్రభు త్వంలో ఉత్తరాంధ్రప్రాంతాన్ని సాంకేతికంగా, సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా అభివృద్ధి వైపు పరిగెడుతున్న ప్రాంతంగా తీర్చిదిద్దాలనేలక్ష్యంతో ఉన్నామ ని, ఆ కోవలోనే తాము ఉత్తరాంధ్ర ప్రాంతాన్ని ఎంచుకున్నట్లు నాగబాబు వెల్లడించారు. రాష్ట్ర స్థాయి నుంచి మారుమూల గ్రామీణ ప్రాంతాల వరకూ జనసేన పార్టీ కమిటీలను ఏర్పాటు చేసే విషయంలో అధ్యక్షులు పవన్ కళ్యాణ్ స్వయంగా సమీక్షిస్తున్నారని తెలిపారు. గత వైసీపీ ప్రభుత్వం లిక్కర్ నుంచి ల్యాండ్ వరకూ దేనిని వదలకుండా అన్నింటినీ అవినీతి మాయం చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. జనసేన, తెలుగుదేశం, భారతీయ జనతా పార్టీ కనీసం మరొక 15 ఏళ్లకు పైగా కచ్చితంగా కలిసే ఉంటాయనిప్రకటించారు. అనకా పల్లిపార్లమెంటరీనియోజక వర్గం లో పోటీ చేసేందుకు మొదటగా తన పేరు ప్రకటించిన నేపథ్యంలో కొంత కాలం పాటు అనకాపల్లిలో ప్రచార కార్యక్రమాలు కూడా చేపట్టామని, పొత్తు ధర్మంలో భాగంగా బీజేపీ అభ్యర్థికి ఆ సీటు కేటాయించడంతో పొత్తు ధర్మానికి అనుగుణంగా తప్పుకున్నట్లు తెలిపారు. తదనంతరం జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ పోటీ చేసిన పిఠాపురంలో నియోజక వర్గంలో పని చేయడం ఎంతో అదృష్టంగా భావించానని, తద్వారా చాలా సంతృప్తి చెందానని అన్నారు. తనకిష్టమైన ఉత్తరాంధ్ర ప్రాంతాన్ని అభివృద్ధి వైపు నడిపించే దిశగా నడిపించడం కోసం ఉత్తరాంధ్రను ఎంచుకోవడం జరిగిందని, ఉత్తరాంధ్ర అంటే తనకు ఎంతో ఇష్టమని, ఉత్తరాంధ్ర నాయకులంటే ఎంతో గౌరవమని అతి త్వరలోనే ఉత్తరాంధ్రలో జనసేన పార్టీ కార్యాలయం ఏర్పాటు చేస్తామని అన్నారు. ఉత్తరాంధ్ర అభివృద్ధి కోసం అనకాపల్లి శాసన సభ్యులు కొణతాల రామకృష్ణ, ఇతర సీనియర్ నాయకుల సలహాలు సూచనలు తీసుకుంటామని చెప్పారు. గత వైసీపీ ప్రభుత్వం ఐదేళ్లలో కూడా చేయలేని పనులు మనం ఒక్క సంవత్సరంలోనే చేసి చూపించామని  పవన్ కళ్యాణ్ ఐదేళ్లలో కూడా చేయలేని పనులు మనం ఒక్క సంవత్సరంలోనే చేసి చూపించామని  పవన్ కళ్యాణ్ చొరవతో ఏజెన్సీ ప్రాంతాలైన అరకు, పాడేరులో 500 కిలోమీటర్లు మేరకు రూ.350 కోట్లతో 200 గ్రామాలు కలుపుతూ కొత్త రోడ్లు వేయగలిగామని అన్నారు. భవిష్యత్తు తరాలు బాగుండాలంటే కూటమి ప్రభుత్వం ఎక్కువ కాలం అధికారంలో ఉండాల్సిన ఆవశ్యకత ఉన్నదని చెప్పారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ, పెందుర్తి నియోజకవర్గం శాసనసభ్యులు, అనకాపల్లి జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు పంచకర్ల రమేష్, ఎలమంచిలి శాసనసభ్యులు సుందరపు విజయ్ కుమార్, అనకాపల్లి జిల్లా, అరకు, పాడేరు, భీమిలి నియోజకవర్గం నుంచి జనసేన నాయకులు, వీర మహిళలు, జన సైనికులు పాల్గొన్నారు.

# అత్యంత పారదర్శకంగా పౌర సరఫరాల సేవలు

- నిరంతర పర్యవేక్షణ, విస్తృత తనిఖీలతో నిఘా

-జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ



విజయవాడ, ఎల్లో సింగం ప్రతినిధి..

జిల్లాలో అత్యంత పారదర్శకంగా పౌర సరఫరాల శాఖ ద్వారా సేవలందించడం జరుగుతోందని.. ప్రజా పంపిణీ వ్యవస్థ (పీడీఎస్) ద్వారా నిరాటంకంగా సరుకుల పంపిణీ జరుగుతోందని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తెలిపారు. గురువారం జిల్లా పౌర సరఫరాల శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఇగ్నైట్ సెల్‌ను కలెక్టర్ లక్ష్మీశ సందర్శించారు. ప్రతి నెలా ఒకటో తేదీ నుంచి 15వ తేదీ వరకు రేషన్ దుకాణాల ద్వారా సరుకుల పంపిణీ, రేషన్ దుకాణాల ద్వారా పంపిణీ చేస్తున్న సరుకులు, గ్రామ, వార్డు సచివాలయాల ద్వారా అందుతున్న రైస్ కార్డుల సేవలు, కార్డుదారులకు అందిస్తున్న సార్టెక్స్ ఫోర్టిఫైడ్ బియ్యం, బియ్యం నాణ్యతా పరీక్ష ప్రక్రియ తదితరాలతో కూడిన పోస్టర్లను, కరపత్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ జిల్లాలో 957 రేషన్ దుకాణాల పరిధిలో 5,90,000 రైస్‌కార్డులున్నాయని, ప్రతినెలా కార్డుదారులకు దాదాపు 8,400 మెట్రిక్ టన్నుల బియ్యాన్ని ఉచితంగా అందించడం జరుగుతోందన్నారు. అదేవిధంగా 52 గ్యాస్ ఏజెన్సీల ద్వారా ఎల్‌పీజీ సిలిండర్ల సరఫరా జరుగుతోందని.. దీపం 2.0 పథకాన్ని పటిష్టంగా అమలుచేస్తున్నట్లు తెలిపారు. పౌర సరఫరాల శాఖ సేవల్లో ఎక్కడా ఎలాంటి లోటుపాట్లు లేకుండా ప్రజలకు నాణ్యమైన సేవలందించేందుకు నిరంతర పర్యవేక్షణతో పాటు క్షేత్రస్థాయిలో విస్తృత తనిఖీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రేషన్ దుకాణాలు, ఎంఎల్ఎస్ పాయింట్లు జవాబుదారీతనంతో పనిచేసేలా చూస్తున్నట్లు వెల్లడించారు. కొత్త రైస్ కార్డులు, రేషన్ కార్డులో సభ్యుల చేరిక, అడ్రస్ మార్పు, ఆధార్ సీడింగ్ తదితర సేవలపై ప్రజలకు అవగాహన కల్పించాలని ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ అధికారులకు సూచించారు. కార్యక్రమంలో జిల్లా పౌర సరఫరాల అధికారి ఎ.పాపారావు తదితరులు పాల్గొన్నారు.

# ఆగస్టు 2న న్యాయసేవ సదస్సును విజయవంతం చేయండి

-ఆర్డీఓ కె.మాధవి



తిరువూరు,ఎల్లో సింగం ప్రతినిధి..

జాతీయ న్యాయ సేవాధికార సంస్థ, రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ మరియు జిల్లా యంత్రాంగం సంయుక్తంగా నూతన తరహా న్యాయ సేవల శిబిరాన్ని (న్యూ మాడ్యుల్ లీగల్ సర్వీసెస్ క్యాంప్) లో భాగంగా ఆగస్టు 2వ తేదిన న్యాయ సేవా సదస్సును విజయవంతం చేసేందుకు చర్యలు తీసుకోవాలని తిరువూరు ఆర్డీఓ కె.మాధవి తెలిపారు. న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించనున్న న్యాయ సేవా సదస్సుకు చేపట్టవలసిన ఏర్పాట్లపై గురువారం తిరువూరు ఆర్డీఓ కార్యాలయంలో ఆర్డీఓ మాధురి వివిధ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు.సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఆగస్టు 2వతేదిన ఏ కొండూరు మండలం గోపాలపురంలోని ఎస్ఎన్ కన్వెన్షన్ హాలులో న్యాయ సేవా సదస్సు నిర్వహించడం జరుగుతుందన్నారు. సదస్సులో విభిన్న ప్రతిభావంతుల సంక్షేమం, మాదక ద్రవ్యాల నిరోధకం వంటి పలు అంశాల పై చర్చించడం జరుగుతుందన్నారు. దీనితో పాటు ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాల అమలు పై లబ్దిదారులకు అవగాహన కల్పించవలసిన అవసరం ఉందన్నారు. ఇందుకు సంబంధించి సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న శాఖల చెందిన అధికారులు పథకాల సంక్షిప్త సమాచారంతో స్టాల్స్‌ను ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో చైల్డ్ ఫ్రెండ్లీ లీగల్ సర్వీసెస్ స్కీం 2015, అవేర్నెస్, సపోర్ట్, హెల్ప్ అండ్ యాక్షన్ (ఆషా) 2025, డ్రగ్స్ అవేర్నెస్ వెల్నెస్ నావిగేషన్ స్కీం 2025, తో పాటు గవర్నమెంట్ ప్రభుత్వ సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. సదస్సులో మాదకద్రవ్యాల వినియోగం వలన ఎదురయ్యే సమస్యలు మాదకద్రవ్యాల నిర్మూలన తదితర అంశాలపై అవగాహన కలిగించడంతో పాటు బాధితులకు చట్టాలపై ప్రజలకు వివరించడం జరుగుతుందని ఆమె తెలిపారు.రెవెన్యూ, పోలీస్, డిఆర్‌డిఏ, పంచాయతీరాజ్ , మున్సిపల్ కార్పొరేషన్, స్త్రీ శిశు సంక్షేమం, విభిన్న ప్రతిభావంతుల సంక్షేమం, షెడ్యూల్ కులాలు, షెడ్యూల్ తెగలు, వెనుకబడిన తరగతుల సంక్షేమం, మైనార్టి సంక్షేమం, విద్య, వైద్య ఆరోగ్య, తదితర శాఖల అధికారులు సమన్వయంతో ప్రత్యేక స్టాల్స్ ఏర్పాటు చేసి సదస్సును జయప్రదం చేసేందుకు చర్యలు తీసుకోవాలని ఆర్డిఓ కే మాధురి కోరారు.

# నేడు వితంతు పింఛన్లు పంపిణీ - ఎమ్మెల్యే బేబినాయన

బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి...



కూటమి ప్రభుత్వం తీసుకున్న కీలక నిర్ణయాలలో భాగంగా వితంతు పింఛన్లను మంజూరు చేయడం జరిగిందని బొబ్బిలి ఎమ్మెల్యే బేబినాయన అన్నారు.గురువారం ఎమ్మెల్యే బేబినాయన పత్రికలకు ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బేబినాయన మాట్లాడుతూ భర్తను కోల్పోయిన వితంతువులను ఆదుకోవడం కోసం రాష్ట్ర వ్యాప్తంగా 1,08,239 కొత్త వితంతు పింఛన్లను ముఖ్యమంత్రి  నారా చంద్రబాబు నాయుడు ఆమో దం తెలిపారని చెప్పారు. బొబ్బిలి నియోజ కవర్గం లో మొత్తం 787 కొత్త పింఛన్ల ను మంజూరు చేయడం జరిగిందని ఎమ్మెల్యే బేబినాయన తెలిపారు. ఈసందర్భంగా కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు తమ గ్రామ మరియు వార్డు పరిధిలో ఈ పింఛన్లను పంపిణీ కార్యక్రమంలో పాల్గొని వలసిం దిగా ఎమ్మెల్యే బేబినాయన కోరారు.భర్తను కోల్పోయిన వితంతువులను ఆదుకోవడం కోసం రాష్ట్ర వ్యాప్తంగా 1,08,239 కొత్త వితంతు పింఛన్లను ముఖ్యమంత్రి  నారా చంద్రబాబు నాయుడు ఆమో దం తెలిపారని చెప్పారు. బొబ్బిలి నియోజ కవర్గం లో మొత్తం 787 కొత్త పింఛన్ల ను మంజూరు చేయడం జరిగిందని ఎమ్మెల్యే బేబినాయన తెలిపారు. ఈసందర్భంగా కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు తమ గ్రామ మరియు వార్డు పరిధిలో ఈ పింఛన్లను పంపిణీ కార్యక్రమంలో పాల్గొని వలసిం దిగా ఎమ్మెల్యే బేబినాయన కోరారు.  నేడు శు క్రవారం ఉదయం 9 గంట లకు బొబ్బిలి మండలం గున్న తోటవలస గ్రామం లో ఈ వితంతు పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎమ్మెల్యే బేబినాయన నాయకులు, కార్యకర్తలను కోరారు... నేడు శుక్రవారం ఉదయం 9 గంట లకు బొబ్బిలి మండలం గున్న తోటవలస గ్రామం లో ఈ వితంతు పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎమ్మెల్యే బేబినాయన నాయకులు, కార్యకర్తలను కోరారు...

# కొత్తపెంట గ్రామంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం





బొబ్బిలిఎల్లో సింగం ప్రతినిధి..

విజయనగరం జిల్లా బొబ్బిలి మండలం కొత్తపెంట గ్రామంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని మాజీ మంత్రివర్యులు, జోన్ 2 కోఆర్డినేటర్, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ అటవీ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ సుజయ్ కృష్ణ రంగారావు గారు చేపట్టారు. తొలి అడుగు కార్యక్రమంలో పెద్దఎత్తున తెలుగుదేశం శ్రేణులు పాల్గొన్నారు. సుజయ్ కృష్ణ రంగారావు గారు కొత్తపెంట గ్రామంలో ఇంటింటికి చేరుకొని ఏడాదిలో తెలుగుదేశం ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. కూటమి ప్రభుత్వం కచ్చితంగా పెన్షన్లు ఒకటో తారీకుకి ఇవ్వటమే కాకుండా ఆగస్టు ఒకటో తేదీ నుంచి అనేక కొత్త పెన్షన్లు కూడా పెద్ద సంఖ్యలో మంజూరు చేసిన ఘనత కూటమి ప్రభుత్వానిదానీ సుజయ్ అన్నారు.ప్రజలు సంక్షేమం గురించి రాష్ట్ర అభివృద్ధి గురించి పూర్తి దృష్టి సాధించిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారు ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వం బలంగా పనిచేస్తుందనీ అన్నారు.జగన్ హయంలో జరిగిన మద్యం కుంభకోణం అతిపెద్ద కుంభకోణమని సుజయ్ కృష్ణ రంగారావు అన్నారు.జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా చేసిన నిర్వాహకం ఇప్పటికే నిరూపణ చేయడం జరిగిందనీ తెలిపారు.పెద్ద మొత్తంలో నగదు హైదరాబాదులో ఒక ఫామ్ హౌస్ లో దొరకటం దానికి ఉదాహరణనీ అన్నారు. వేలాది కోట్లు కుంభకోణనికి పాల్పడ్డ సంబంధిత వ్యక్తులతో పాటు జగన్మోహన్ రెడ్డిపై చర్యలు తప్పవని స్పష్టం చేశారు.

# కింజరాపు కుటుంబంలో పెళ్లి సందడి

## నూతన వధూవరులను ఆశీర్వదించిన రాజకీయ, పారిశ్రామిక ప్రముఖులు, శ్రీకాకుళం జిల్లా వాసులు





టెక్కలి ఎల్లో సింగం ప్రతినిధి..

శ్రీకాకుళం జిల్లా టెక్కలి నియోజకవర్గం కోటబొమ్మాళి మండలానికి చెందిన నిమ్మాడ గ్రామం మరోసారి ఉత్సాహానికి, ఆనందానికి వేదికైంది. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు గారి సోదరులు కింజరాపు ప్రభాకర్ గారి పెద్ద కుమారుడు అశోక్ మరియు శ్యామల ప్రణవి ల వివాహం శుక్రవారం తెల్లవారుజామున వైభవంగా జరిగింది. ఈ శుభ సందర్భాన్ని పురస్కరించుకుని రాష్ట్ర, జాతీయ స్థాయిలోని రాజకీయ, పారిశ్రామిక, క్రీడా రంగాలకు చెందిన ప్రముఖులు, కుటుంబ స్నేహితులు, శ్రేయోభిలాషులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు.వివాహ వేడుకలో కేంద్ర మంత్రి శ్రీ కింజరాపు రామ్మోహన్ నాయుడు గారు, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ కింజరాపు అచ్చెన్నాయుడు గారు కుటుంబ సమేతంగా హాజరై, నూతన వధూవరులను ఆశీర్వదించారు. కుటుంబ సభ్యులు, బంధువులు, మిత్రులు, అభిమానులు నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలియజేశారు.పెళ్లి పందిరి సందడి, సాంప్రదాయ సంగీతం, మంగళ వాయిద్యాల మధ్య ఘనంగా సాగిన ఈ వేడుక అన్ని వర్గాల ప్రజలను ఒక్కచోట చేర్చింది. కొత్త జీవితాన్ని ప్రారంభిస్తున్న అశోక్ %-% ప్రణవి దంపతులకు భవిష్యత్తులో ఆనందం, ఐశ్వర్యం, ఆయురారోగ్యాలు కలగాలని అందరూ ఆకాంక్షించారు.సంప్రదాయాల పరిరక్షణతో పాటు ఆధునికతకు ప్రాధాన్యతనిచ్చిన ఈ పెళ్లి ప్రతి ఒక్కరినీ ఆకట్టుకుంది.శాసనసభ స్పీకర్ అయ్యన్నపాత్రుడు శాసనసభ్యులు...బి. జగదీశ్వరి పంచకర్ల రమేష్ బండారు సత్యనారాయణమూర్తి లలిత కుమారి పల్లా శ్రీనివాస్ గణబాబు నమ్మక జయ కృష్ణ లోకం మాధవి విష్ణు కుమార్ రాజు శాసనమండలి సభ్యులు గాదె శ్రీనివాస నాయుడు వేపాడ చిరంజీవిపీఎసీఎస్ మాజీ అధ్యక్షులు కింజరాపు హరివర ప్రసాద్ తదితరులు నూతన వధూవరులను ఆశీర్వదించారు

# వీర మహిళలకు తోబుట్టువుల్లా తోడుంటాం

**-రాజకీయ, సామాజిక అంశాల్లో మహిళా శక్తి చాలా కీలకం**

**-ఎమ్మెల్సీ, జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. నాగబాబు**




అమరావతి,ఎల్లో సింగం ప్రతినిధి..

జనసేన వీర మహిళలు ప్రతీ ఒక్కరికీ తోబుట్టువుల్లా తోడుంటామని ఆంధ్రప్రదేశ్ శాసన మండలి సభ్యులు, జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి కె.నాగబాబు భరోసానిచ్చారు. మహిళలను అనాదిగా నాలుగు గోడలకే పరిమితం చేసిన పరిస్థితుల నుంచి నేడు విద్య, వ్యాపార, సాంకేతిక పరిజ్ఞానంలో మహిళలే ముందుండే స్థాయికి ఎదిగారని, ముఖ్యంగా రాజకీయ, సామాజిక అంశాల్లో మహిళా శక్తి చాలా కీలకంగా మారనున్నదని స్పష్టం చేశారు. ఉత్తరాంధ్ర పర్యటనలో భాగంగా విశాఖపట్నం జిల్లాకు చెందిన వీర మహిళలతో నాగబాబు సమావేశం అయ్యారు. ప్రతీ వీర మహిళ చెప్పిన సమస్యలను, సలహాలను అధ్యక్షులు పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకు వెళతామని భరోసానిచ్చారు. ఈ కార్యక్రమంలో విశాఖ నార్త్ ఇంచార్జీ శ్రీమతి పసుపులేటి ఉషా కిరణ్, జీవీఎంసీలో జనసేన ఫ్లోర్ లీడర్ భీశెట్టి వసంత ల,క్ష్మీ వీర మహిళా రీజినల్ కో ఆర్డినేటర్ శ్రీమతి నాగలక్ష్మి, దుర్గా, సుధ, శారణి దేవి, వీర మహిళలు పాల్గొన్నారు.

# తిర్లాబండ లో పౌర హక్కుల దినోత్సవం

కుప్పం: జూలై 31/(ఏల్లో సింగం)

కుప్పం మండలం కంగుంది పంచాయతీ తిర్లాబండ గ్రామం దళిత వాడలో గురువారం తహసీల్దారు చిట్టిబాబు అధ్యక్షతన పౌరహక్కుల దినోత్సవం నిర్వహించారుఈ సందర్భంగా దళితుల ఎదుర్కుంటున్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుకు వచ్చిన ఎం ఆర్ పి ఎస్ చిత్తూరు జిల్లా అధ్యక్షులు ఎం పి ప్రకాష్ మాదిగలి మరియు ఎం ఎస్ పి కుప్పం నియోజకర్గం ఇన్చార్జ్ ఎస్ రాజ్ కుమార్ మాదిగ




**సమస్యలు**

శ్మశానవాటిక

ఎన్ ఆర్ జి ఎస్ పనుల బిల్లు పడలేదని

ఇళ్ళకు సి సి రోడ్డు లేదని

డ్వాక్రా మహిళలకు ఉపాధి కల్పించు విషయమై

కాలని ఇళ్ళు మంజూరు చేయవలసిందిగా

అధికారులకు గ్రామస్తులు తెలియజేశారు

స్మశాన సమస్యను తెలుసుకున్న తహసీల్దారు దారి పరిశీలించారు వెంటనే వి ఆర్ ఓ కి సమస్య పరిష్కరించాలని ఆదేశించారు

ఈ కార్యక్రమంలో ఎస్సై రామకృష్ణ,సోషల్ వెల్ఫేర్ మీనాక్షి, ఏటీఎం చంద్రశేఖర్, హౌసింగ్ ఏ ఈ అభిషేక్, ఎం ఈ ఓ,మరియి ఎం ఆర్ పి ఎస్ మండల యువసేన అధ్యక్షులు ఏ కె రాజేష్,బొడగుట్టపల్లి సురేష్,మండల అధికారులు మరియి గ్రామస్తులు పాల్గొన్నారు

# తిరుమల యాత్రికులకు అల్పాహారం వితరణ



పలమనేరు జూలై 31/(ఏల్లో సింగం)

తమిళనాడు క్రిష్ణగిరి కి చెందిన పాదయాత్రీకులు తిరుమలకు వెళుతూ పలమనేరు మార్గమధ్యంలో పలమనేరు కు చెందిన నేషనల్ హ్యూమన్ రైట్స్ నేషనల్ సెక్రెటరీ ద్వారా పూల గుచ్చం మరియు అల్పాహార ప్యాకెట్లను అందుకున్నారు. ఈ సందర్భంగా భక్తులు మాట్లాడుతూ తిరుమల యాత్ర అతి పవిత్రం అని ఇటువంటి యాత్ర చేసే సందర్భంలో భక్తులకు బాసటగా నిలిచిన మధుమోహన్రావు సేవలు అమోఘమని ఈ సందర్భంగా వారు తెలియజేశారు మధుమోహన్రావు మాట్లాడుతూ వేలకొద్ది సేవా కార్యక్రమాలు చేశానని దేవుడు నాకు శక్తి ఇచ్చినన్ని రోజులు సేవా కార్యక్రమాలు చేస్తూ ఉంటానని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు ఈ కార్యక్రమంలో తిరుమల పాదయాత్రీకులు మరియు సామాజిక సేవా కార్యకర్త మధుమోహన్రావు పాల్గొన్నారు

# రాజమండ్రి ఈఎస్ఐ హాస్పిటల్ కు 42 లక్షల విలువైన అధునాతన టెక్నాలజీతో కూడిన అంబులెన్స్ వెంటిలేటర్ అందజేత

**- కేంద్రం, రాష్ట్రల సహకారం తో ఈ ఎస్ ఐ హాస్పిటల్స్ మరింత అభివృద్ధి చెందుతున్నాయి.**

**- ఈఎస్ఐ హాస్పిటల్స్ లో మెరుగైన వైద్య అందిస్తూ అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నాం**

**- కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్**



రాజమహేంద్రవరం జూలై 31

తూర్పు గోదావరి జిల్లా... రాజమహేంద్రవరం జులై 31 లోని ఈ ఎస్ ఐ హాస్పిటల్ కి కార్పొరేట్ సామాజిక బాధ్యత కింద అంబులెన్స్ వితరణ కార్యక్రమంలో రాష్ట్ర కార్మిక, కర్మాగార, బాయిలర్స్ %డ% వైద్య బీమా సేవ శాఖ మంత్రి శ్రీ వాసంశెట్టి సుభాష్ గారు ముఖ్య అతిథిగా హాజరై ఆయన చేతుల మీదుగా ఈ ఎస్ ఐ హాస్పిటల్ కు అందచెయ్యడం జరిగింది. యూనియన్ బ్యాంక్ సౌజన్యంతో సి ఎస్ ఆర్ నిధులు తీసుకువచ్చి రాజమండ్రి ఈఎస్ఐ హాస్పిటల్ కు మంత్రి వాసంశెట్టి సుభాష్ 42 లక్షల విలువైన అధునాతన టెక్నాలజీతో కూడిన అంబులెన్స్, వెంటిలేటర్ ను అందజేశారు. ఒక రాజమండ్రి ఈఎస్ఐ హాస్పిటల్ లో కాకుండా రాష్ట్రంలో ఉన్న ఈఎస్ఐ హాస్పిటల్ లో కూడా మెరుగైన వైద్య సదుపాయాలు అందజేస్తున్నామని తెలిపారు. గత ప్రభుత్వంలో ఈఎస్ఐ హాస్పిటల్స్ ను అవినీతి మయం చేశారని ఎక్కడ అభివృద్ధికి నోచుకోలేదని మేము వచ్చేసరికి ఎక్కడివి అక్కడే అభివృద్ధి నిలిచిపోయిందని మా ప్రభుత్వం వచ్చాక ఈఎస్ఐ హాస్పిటల్స్ మహాదశ వచ్చిందని ఈఎస్ హాస్పిటల్స్ లో కావలసిన పరికరాలు, వైద్య సిబ్బందిని ఏర్పాటుచేసి ఇన్ పేషంట్లకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా మా ప్రభుత్వం కృషి చేస్తుందని మంత్రి అన్నారు. అలాగే ఈ అంబులెన్స్ లో అనుభవజ్ఞులైన మా ప్రభుత్వం కృషి చేస్తుందని మంత్రి అన్నారు. అలాగే ఈ అంబులెన్స్ లో అనుభవజ్ఞులైన వైద్య సిబ్బంది అందుబాటులో ఉంటారని తెలిపారు.గత పాలకుల అవినీతి వల్ల రాష్ట్రం అప్పులు ఊబిలోకి పోయిందని కేంద్రం ఎన్డీఏ కూటమి కూటమిలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సారథ్యంలో రాష్ట్రం పరుగులు పెడుతుందని మంత్రి అన్నారు. కార్పొరేట్ సంస్థలు సి ఎస్ ఆర్ నిధులు ఇచ్చి మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలకు సహకరించాలని ఈ సందర్భంగా కార్పొరేట్ యాజమాన్యాలు మంత్రి సుభాష్ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో రాజమండ్రి యూనియన్ బ్యాంక్ రీజినల్ హెడ్ ఏ విశ్వేశ్వరరావు , రాజమండ్రి ఈఎస్ఐ హాస్పిటల్ సూపర్ ఈఎస్ఐ డైరెక్టర్ వి. ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## లోతట్టు ప్రాంతాలపై పూర్తి అప్రమత్తంగా ఉన్నాం

**- క్షేత్రస్థాయిలో అందుబాటులో అధికారుల బృందాలు**

**- వరద పరిస్థితులను నిరంతరం పర్యవేక్షిస్తున్నాం**

**- ప్రజలు ఆందోళన చెందాల్సిన పని లేదు**

**- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**



విజయవాడ, జూలై 31 (ఎల్లో సింగం)

పులిచింతల నుంచి వరద నీరు నిలకడగా వస్తోందని.. దీంతో ప్రకాశం బ్యారేజ్ అన్ని గేట్లు పైకిఎత్తి నీటిని కిందకు విడుదల చేస్తున్నామని, లోతట్టు ప్రాంతాలపై పూర్తి అప్రమత్తంగా ఉన్నామని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు.కలెక్టర్ లక్ష్మీశ గురువారం అధికారులతో కలిసి ఇబ్రహీంపట్నం మండలంలో పర్యటించారు. చిన లంక, పెద్ద లంక, ఫెర్రీ తదితర ప్రాంతాలను సందర్శించి.. వరద ఉధృతి పరిస్థితిని పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ బ్యారేజీకి ఎగువన, దిగువన ఉన్న ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేశామని.. రెవెన్యూ, ఇరిగేషన్, పోలీస్, పంచాయతీరాజ్, మునిసిపల్ తదితర శాఖల అధికారులు, సిబ్బంది క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండేలా ఆదేశాలిచ్చామన్నారు. గురువారం సాయంత్రం నాటికి వరద ఉధృతి మూడు లక్షల క్యూసెక్కులకు చేరుకునే అవకాశమున్నందున కృష్ణానది పరీవాహక ప్రాంతాల ప్రజలు వాగులు, వంకలు, కాలువలు వంటివి దాటే ప్రయత్నం చేయొద్దని.. చేపల వేటకు వెళ్లడం, పశువులు, గొర్రెలు, మేకలు వంటివాటిని వదలడం చేయొద్దని సూచించారు. నది వైపు వెళ్లకుండా పిల్లలను కూడా జాగ్రత్తగా చూసుకోవాలన్నారు. వరదకు సంబంధించి ప్రజల నుంచి సమస్యలను తెలుసుకునేందుకు, ఆ సమస్యల పరిష్కారానికి తక్షణం స్పందించి, క్షేత్రస్థాయిలో సమన్వయ శాఖల బృందాలను అప్రమత్తం చేసేందుకు జిల్లా కలెక్టరేట్‌లో 91549 70454 నంబరుతో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామని.. ఇది 24 గంటలూ పనిచేస్తుందని కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు. ఎన్డీఆర్ఎఫ్ బృందాలు కూడా సిద్ధంగా ఉన్నాయన్నారు. వరద పరిస్థితిపై ప్రజలెవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అయితే జాగ్రత్తగా ఉండాలని, అధికారులు, సిబ్బంది చేసిన సూచనలను పాటించాలని సూచించారు.కలెక్టర్ లక్ష్మీశ వెంట విజయవాడ ఆర్డీవో కావూరి చైతన్య, ఇబ్రహీంపట్నం తహసీల్దార్ వై.వెంకటేశ్వర్లు, కొండపల్లి మునిసిపల్ కమిషనర్ రమ్య కీర్తన తదితరులు ఉన్నారు.

## వర్షాధారంతో నాట్లు వేసిన పొలాలు భానుడు భగభగలో ఎండుతున్న పంట పొలాలు



సీతంపేట జూలై 31 (ఎల్లో సింగం)

గుంటల్లోనూగుమ్ముల్లోను ఉన్న నీరును ఇంజన్లతో తోడి కాపాడుకుంటున్న రైతులుదున్నపోతు మీద వానపడ్డ చందంగా వ్యవహరిస్తున్న జలవనరుల శాఖపొరదర్శకతతో వ్యవహరించ కపోయినా సాగునీటి సంఘాలు అభ్యుదయ రైతు ఖండాపు ప్రసాదరావు జూల్కె 16 న తోటపల్లి ప్రాజెక్టు నుంచి సాగునీరు విడిచిపెట్టామనిఈనీటిని సద్వినియోగం చేసుకోవాలని ఎంతో అర్భాటంగా చెప్పిన జలవనరుల శాఖ నీటిసంఘాల అధ్యక్షులు చెప్పిన నీటికి పాలకొండ చివర ఆయకట్టు భూములకు సాగునీరందక రైతులు ఇటీవల పడ్డవర్షంతో అధికపెట్టుబడులతో సాగు చేశారు. వరుణుడు పెడముఖం పెట్టడం భానుడుభగభగలతో నాట్లు వేసిన పొలాలు పగలు బారడంతో అవకాశం ఉన్నచోట రైతులు ఇంజన్లు పెట్టుకొని పంటను కాపాడుకుంటున్నారు. ఎన్నిపర్యాయాలు విన్నవించినా దున్నపోతు మీద వర్షం పడ్డ చందంగాపాలకొండ జలవనరుల శాఖ వ్యవహరిస్తుంది. పాలకొండ సబ్ కలెక్టర్ జిల్లా కలెక్టర్ వారి వద్ద షట్టర్లు ఏర్పాటు చేయాలని, లస్కర్లు వేయాలనిరైతులతో చర్చలు జరిపారు. అందుకు జలవనరుల శాఖ అంగీకారించితీరా ఉన్నత అధికారుల ఆదేశాలను పెడచెవి పెట్టి సాగునీరు విడుదలచేసి చేతులు దులుపుకుంది. సాగునీందక వేసిన పంటలు చనిపోయికొన్ని చోట్ల పొలాలు చదలు పడుతున్నాయి. స్థానిక ఎమ్మెల్యే గారైనదీనిపై స్పందించాలని రైతులు కోరుకున్నారు. రెండు వర్గాలు ఒకరిపై ఒకరు బురద జల్లుకోవడమే తప్ప రైతులుసమస్యలపైదృష్టిసారించలేకపోతున్నారు. ఎరువుల కొరత తీవ్రంగా ఉంది. ఇప్పటికైనాకూటమి ప్రభుత్వం స్పందించి రైతులకు సాగునీటి సౌకర్యం కల్పించిరైతుల మన్ననలను పొందాలని అభ్యుదయ రైతు ప్రసాదరావు ఆయకట్టురైతులు కోరుతున్నారు.

## నగరంలో పారిశుధ్య నిర్వహణలో ఎటువంటి లోపం ఉండరాదు

### విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర హెచ్ యం ఆదేశాలు




విజయవాడ,జూలై 31 (ఎల్లో సింగం)

నగరంలో పారిశుధ్య నిర్వహణలో ఎటువంటి లోపం ఉండరాదని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర హెచ్ యం అన్నారు. గురువారం ఉదయం తన పర్యటనలో భాగంగా కృష్ణలంక, సామిల్ రోడ్డు, పోస్ట్ ఆఫీస్ రోడ్డు, వెంకటరెడ్డి స్కూల్ రోడ్డు, కృష్ణలంక సర్వీస్ రోడ్డు పర్యటించి క్షేత్రస్థాయిలో పరిశీలించారు.కృష్ణలంకలో పారిశుధ్య నిర్వహణ చేస్తున్న కార్మికులతో మాట్లాడి వారికి పనిముట్లు సరైనవి, ఉన్నాయా లేవా, తోపుడు బళ్ళు సరిపడ ఉన్నాయా లేవా, వ్యర్థ సేకరణలో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా, ప్రతిరోజు రోడ్లు పరిశుభ్రపరుస్తున్నారా లేదా, డ్రైన్లలో వ్యర్థాలు తొలగిస్తున్నారా లేదా వంటి విషయాలపై ఆరా తీశారు.ఈ సందర్భంగా కమిషనర్ ధ్యానచంద్ర మాట్లాడుతూ నగరాన్ని పరిశుభ్రంగా ఉంచాలని వ్యర్థాల సేకరణలో ఏమైనా ఇబ్బందులు ఉంటే, వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని, నగర పారిశుధ్య నిర్వహణలో ఎటువంటి లోపం లేకుండా ఉండాలని,నగర పారిశుధ్య నిర్వహణలో ఎటువంటి లోపం లేకుండా ఉండాలని, స్వచ్ఛ సర్వేక్షన్ లో ఉన్నత స్థాయిని నిలబెట్టుకునేలా చర్యలు చేపట్టాలని అధికారులు అందుకు అనుగుణంగా ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ఉండాలని ఆదేశించారు.

## ఫొటోగ్రఫీ ఎంట్రీలకు గడువు పొడిగింపు

**-ఆగస్టు 2వ తేదీలోగా ఎంట్రీలు పంపాలి**

**-స్టూడియో ఫొటోగ్రాఫర్లకూ అవకాశం కల్పిస్తున్నాం**

**-జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**

విజయవాడ,జూలై 31 (ఎల్లో సింగం)

విజయవాడ, ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం (ఆగస్టు 19) సందర్భంగా విశేష ప్రతిభకనబరిచిన ఫొటోగ్రాఫర్లకు జిల్లాస్థాయిలో పురస్కారాలు ప్రదానం చేసేందుకు నిర్వహిస్తున్న ఫొటోగ్రఫీ పోటీల ఎంట్రీల గడువును ఫొటోగ్రాఫర్ల విజ్ఞప్తి మేరకు ఆగస్టు 2వ తేదీ వరకు పొడిగిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. ఫొటోగ్రఫీ పోటీలకు ఎంట్రీల గడువును జులై 31వ తేదీగా నిర్ధారించడం జరిగిందని.. ఈ నేపథ్యంలో ఫొటోగ్రాఫర్లు మరో రెండు రోజులు గడువుకావాలని విజ్ఞప్తి చేసిన దరిమిలా ఆగస్టు 2వ తేదీ వరకు గడువును పొడిగిస్తున్న కలెక్టర్ తెలిపారు.

# తెలంగాణ సింగరేణి దళిత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు కొత్తగూడెం ఏరియా జిఎం సాల్మన్ రాజుకు వినతి పత్రం



**భద్రాద్రి కొత్తగూడెం జూలై 31( ఎల్లో సింగం ప్రతినిధి :**
వీకే సెవెన్ హాఫ్ లోడింగ్ కొత్తగా వచ్చిన సౌదా పనిచేయబోయే ప్రతి ఒక్క కార్మికుడికి ఈపీఎఫ్ కాకుండా సీఎం పిఎఫ్ కట్ చేయాలని ఈ ఎస్ ఐ సి సౌకర్యాన్ని కల్పించాలని ఈఎస్ఐ కార్డులో కార్మికుడిని వారి యొక్క కుటుంబ సభ్యులను జతపరచాలని ఈ ఎస్ ఐ సి డిస్పెన్సరీలను రూరల్ సబ్ రూలర్ ఏర్పాటు చేయాలని ప్రతి ఒక్క కార్మికుడికి ఇన్సూరెన్స్ చేయాలని ఇయర్లీ బోనస్ 8.33 చెల్లించాలని సంవత్సరంలో 11 వేతనంతో కూడిన హాలిడేస్ ఇవ్వాలని హాలిడే రోజున ఓవర్ టైం పని చేయించుకున్నట్లయితే పూర్తి బాధ్యత కంపెనీ భరిస్తూ రెండింతల వేతనం చెల్లించాలని వేతనంతో కూడిన రెస్ట్ ఇవ్వాలని వాల్వో డ్రైవర్ కి హైస్కిల్డ్ వేతనం చెల్లించాలని గ్రాడ్యువిటీ కట్ చేయాలని పూర్తి చట్టబద్ధమైన ఎలవెన్సులను ఇన్ టైం శాలరీలను పేమెంట్ స్లిప్ లను ఇవ్వాలని వాల్వో డ్రైవర్లకి ఎటువంటి ప్రమాదం జరగకుండా ఓవర్ లోడ్ వెయ్యొద్దని బాడీ లెవెల్ లోనే లోడింగ్ చేయాలని మాట్లాడడం జరిగింది ఇట్టి విషయంలో జిఎం సాల్మన్ రాజు గారు మాట్లాడుతూ సీఎం పిఎఫ్ కట్ చేపిస్తామని హామీ ఇవ్వడం జరిగింది ఈఎస్ఐ సి డిస్పెన్సరీస్ లను ఏర్పాటు చేయడానికి చర్చిస్తామని మరిన్ని విషయాలను కూడా చర్చిస్తామని చెప్పడం జరిగింది టీఎస్ డీకేఎస్ డిస్టిక్ ప్రెసిడెంట్ కల్లపల్లి శివశంకర్ సీఎం పిఎఫ్ ని కట్ చేస్తామని హామీ ఇవ్వడంతో కృతజ్ఞతలు తెలియజేశారు డిస్టిక్ ప్రెసిడెంట్ కల్లపల్లి శివశంకర్ వైస్ ప్రెసిడెంట్ టీ చరణ్ సెక్రెటరీ సతీష్ రాజు సంపత్ శ్రీను భాస్కర్

# సాయిబాబ ఆలయంలో తులసీదాస జయంతి వేడుకలు





**తిరుపతి జూలై 31/ఎల్లో సింగం**
తిరుపతి తిరుచానూరు రోడ్డు, శ్రీనివాస పురములోని శ్రీ షిరిడి సాయిబాబా దేవాలయము నందు గురువారం శ్రీ గోస్వామి తులసీదాసు జయంతి సందర్భంగా 12 గంటలు పాటు జరిగే శ్రీ హనుమాన్ చాలీసా సామూహిక అఖండ పారాయణం భక్తులు, పారాయణ బృందాల సహకారంతో ఘనంగా జరిపినట్లు సాయి మందిర్ ఆలయ వ్యవస్థాపకులు, రిటైర్డ్ ఏఎస్పి గంగరాజు, పారాయణ బృంద నిర్వాహకులు జూపుడి చిరంజివి రావు, రాజారెడ్డి, చెంగళ్ రాయల్ తెలిపారు. పార్వతీ పరమేశ్వరుల ప్రేరణతో శ్రీ రామచరిత మానస్ రచించిన శ్రీ తులసిదాసు సుందరకాండతో సమానమైన ఫలితములనిచ్చు శ్రీ హనుమాన్ చాలీసాను శ్రీ హనుమాన్ స్వామిని ప్రత్యక్షంగా కీర్తించారని వారు తెలిపారు. అఖండ పారాయణలో సౌందర్యలహరి, సేవా కుటుంభము, గోవిందుడు అందరివాడే, సర్వస్తోత్రనిధి, శ్రీవారి సేవా గ్రూప్, అలిపిరి పాదాలు బృంద గ్రూపులు పాల్గొనగా, హనుమాన్ చాలీసా మహిళా మండలి, హనుమత్సేవా సమితి వాళ్ళు సహాయ సహకారాలు అందించినట్లు నిర్వాహకులు తెలిపారు.

# పీవీకే 5 గని యందు పదవి విరమణ సన్మాన కార్యక్రమం

**భద్రాద్రి కొత్తగూడెం జూలై 31( ఎల్లో సింగం ప్రతినిధి:**
పీవీకే 5 మైన్ నందు సిలివెరి రామస్వామి, పోషయ్య ఉద్యోగులు ఈ రోజు పదవి విరమణ సన్మాన కార్యక్రమం జరిగినది. ఈ కార్యక్రమానికి గని మేనేజర్ శ్యామ్ ప్రసాద్ ఐ ఎన్ టీ యు సి వైస్ ప్రెసిడెంట్ ఎండీ రజాక్ హాజరైనారు. సన్మాన గ్రహీతలను ఉద్దేశించి రజాక్ మాట్లాడుతూ రామస్వామి, పోశం ఇద్దరు ఉద్యోగులు కంపెనీలో గత 38 సంవత్సరాలు ఎలాంటి రిమార్క్స్ లేకుండా సర్వీస్ పూర్తి చేయడం గొప్ప విషయమని తెలిపినారు. వీరు ఇద్దరు తమ విధి నిర్వహణలో క్రమశిక్షణతో అధికారులు సూపర్ వైజర్ల సూచనలను పాటిస్తూ విధులు నిర్వహిచే వారని కొనియాడినారు. రిటైర్మెంట్ అనంతరం వారి జీవితం ఆయురారోగ్యాలతో, సుఖశాంతులతో గడపాలని కోరినారు. రామస్వామికి, పోశం కి ఐ ఎన్ టీ యు సి తరపున పదవి విరమణ శుభాకాంక్షలు తెలిపినారు. ఈ కార్యక్రమం లో పాల్గొన్నవారు డిప్యూటీ జనరల్ సెక్రటరీ బుటిక రాజేశ్వర్ రావు, చిలక రాజయ్య, సకినాల సమ్మయ్య, వల్లలా సాంబమూర్తి, వై శంకర్, సీతారాం, వీరన్న, ఘన్ శ్యామ్, కొమ్ము సాంబయ్య, హుస్సేన్, రోహిత్, సారయ్య,ఎన్ శంకర్, బాలు,వీరితో పాటు అన్ని యూనియన్ ల నాయకులు కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# 18 వార్డ్ కాంగ్రెస్ ఇంచార్జి హైమావతి ఆధ్వర్యంలో శ్రావణ మాస గాజుల వేడుక





**భద్రాద్రి కొత్తగూడెం జులై 31( ఎల్లో సింగం ప్రతినిధి :**
ముక్య అతిధి గా జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న పాల్గొని మహిళలకు వాయినం ఇస్తూ గాజుల వేడుక గురించి మాట్లాడుతూ,శ్రావణ మాసంలో ప్రకృతి శివ పార్వతుల యొక్క ఆశీర్వాదం నిండుగా మహిళలకు వుండడం కోసం సిరి సంపదలు సౌభాగ్యాని కావాలని కోరుకుంటూ ప్రతి మహిళ పచ్చని గాజులు ధరించడం అనవాయితీ కాబట్టి మహిళ కాంగ్రెస్ ఆధ్వర్యంలో గాజుల వేడుకను 18 వార్డ్ లో కాంగ్రెస్ ఇంచార్జి హైమావతి గారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మహిళా నాయకురాలు పుష్పలత, రమాదేవి,లలిత, అరుణ, విద్య, కృష్ణ వేణి, భవాని, సరిత, రత్నకుమారి, ఉమ, కళావతి,మరియు 18 వార్డ్ మహిళలు అత్యదిక సంఖ్యలో పాల్గొన్నారు...

# సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే షాజహాన్ భాష



**మదనపల్లి: జూలై 31/(ఏల్లో సింగం)**
నేడు మదనపల్లి పట్టణం 33 వార్డు నీరు గట్టు వారి పల్లి మాయాబజార్ నందు సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి వెళ్లి తెలుగుదేశం పార్టీ చేసిన అభివృద్ధి గురించి ఇచ్చిన పథకాల గురించి వివరిస్తూ వారికి ఏమైనా సమస్యలు ఉంటే అడిగి తెలుసుకుని తక్షణమే అధికారులతో మాట్లాడి సమస్యలు పరిష్కరించి కాలువలు రోడ్లు త్రాగునీరు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చిన మదనపల్లి శాసనసభ్యులు ఏం షాజహాన్ బాషా ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు అందరూ పాల్గొన్నారు...

# ఇంజనీరింగ్ విద్యార్థులకు బస్సు సౌకర్యం బస్సును ప్రారంభించిన ఎంఈఓ



**సుండుపల్లె:**
ఇంజనీరింగ్ విద్యార్థులకు బస్సు సౌకర్యం కల్పించడం అభినందనీయమని మండల విద్యాశాఖ అధికారి వెంకటేష్ నాయక్ తెలిపారు. గురువారం మండల కేంద్రంలో బిట్స్ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థిని విద్యార్థుల కోసం ఆ కళాశాల చైర్మన్ భాస్కర్ సుండుపల్లె నుండి నూతనంగా బస్సు సౌకర్యాన్ని కల్పిస్తున్నట్లు తెలిపారు. మారుమూల సుండుపల్లి మండలం నుండి బస్సు సౌకర్యం ఏర్పాటు చేయడం వలన ఇంజనీరింగ్ వైపు ఎక్కువమంది విద్యార్థిని విద్యార్థులు ముగ్గు చూపే అవకాశం ఉందన్నారు. చాలామంది సుదూర ప్రాంతాల్లో ప్రవేట్ హాస్టల్లో ఉంచి చదివించేందుకు ముగ్గు చూపకపోవడం వలన విద్యకు దూరమవుతున్నారని అన్నారు. తక్కువ ఖర్చుతో రవాణా సౌకర్యం కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా రిబ్బన్ కటింగ్ చేసి బస్సు సౌకర్యాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బిట్స్ కళాశాల చైర్మన్ భాస్కర్, ఉపాధ్యాయులు ఆంజనేయులు, వెంకటరమణ నాయక్, లిటిల్ స్కూల్ కరస్పాండెంట్ నాగేశ్వరరావు, బిసి నాయకులు మునిస్వామి, సీఆర్పీలు పాల్గొన్నారు.

# వైభవంగా ముగిసిన అష్టబంధన మహాసంప్రోక్షణ కార్యక్రమాలు

## -ఆలయ పర్యవేక్షకులు ఎం.మల్లికార్జున

**విజయవాడ,**


విజయవాడ, పున్నమ్మ తోటలోనిశ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయంలో అష్టబంధన మహాసం ప్రోక్షణ కార్యక్రమాలు గురువారం వైభవంగా ముగిసాయి. ఈ మేరకు ఆలయ పర్యవేక్షకులు ఎం.మల్లికార్జున తెలిపారు. చివరి రోజు 5,000 మందికి పైగా అన్న ప్రసాద వితరణ చేసినట్లు తెలిపారు. తిరుమల తిరుపతి దేవస్థానాల ఆధ్వర్యంలో పున్నమ్మతోటలో వేంచేసియున్న శ్రీ వేంకటేశ్వరస్వామి వారి ఆలయంలో జూలై 26వ తేదీ నుంచి అష్టబంధన మహా సంప్రోక్షణ కుంభాభిషేక మహెూత్సవాలను ఆగమ శాస్త్ర ప్రకారం అత్యంత వైభవంగా నిర్వహించామని.. చివరి రోజు గురువారం మహాపూర్ణాహుతి, ఆలయప్రవేశం, మహాసంప్రోక్షణ, అక్షతారోహణ కార్యక్రమాలు నిర్వహించామన్నారు. బ్రహ్మఘోషతో కార్యక్రమం ముగిసిన్నట్లు వివరించారు. పెద్ద సంఖ్యలో భక్తులు విశేష హెూమాలు కార్యక్రమంలో పాల్గొని.. స్వామి వారిని దర్శించి అన్న ప్రసాదం స్వీకరించారని మల్లికార్జున తెలిపారు. ఈ కార్యక్రమ విజయవంతానికి కృషిచేసిన దాతలు, టీటీడీ అర్చక స్వాములు, వేద పండితులు, సేవకులు, మీడియా ప్రతినిధులకు ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు తెలిపారు.

# క్రీడాంధ్రప్రదేశ్ కూటమి ప్రభుత్వం లక్ష్యం

- క్రీడలతో శారీరక మానసిక దృఢత్వం
- క్రీడాకారులకు మంచి ఉపాధి అవకాశాలు
- తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి

తిరుపతి జూలై 31 ఎల్లో సింగం

మానసిక, శారీరక దృఢత్వానికి క్రీడలు ఎంతో అవసరమని తిరుపతి పట్టణాభివృద్ధి సంస్థ చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి అన్నారు. చిత్తూరు జిల్లా బ్యాట్మెంటన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో తిరుపతి శ్రీనివాసా స్పోర్ట్స్ కాంప్లెక్స్ వేదికగా గత మూడు రోజుల నుంచి రాష్ట్రస్థాయి సీనియర్ బ్యాడ్మింటన్ ఛాంపియన్ షిప్ పోటీలు ఉత్సహంగా జరుగుతున్నాయి. ఇందులో గెలుపొందిన క్రీడాకారులకు గురువారం బహుమతి ప్రధానోత్సవం వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా క్రీడాకారులను ఉద్దేశించి ప్రసంగించారు. విద్యార్థులు తమకు ఇష్టమైన క్రీడలో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించి రాష్ట్రానికి,దేశానికి మంచి పేరు తీసుకు రావాలన్నారు. తద్వారా వారికి ఉన్నత స్థాయి ఉపాధి లభిస్తుందని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాష్ట్రంలో క్రీడలకు అధిక ప్రాధాన్యతను ఇస్తున్నామని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు క్రీడాభివృద్ధికి కావలసిన నిధులను మంజూరు చేస్తూ క్రీడాకారులను ప్రోత్సహిస్తున్నారని కొనియాడారు. అందులో భాగంగా తుడా నిధులతో తిరుపతి శ్రీనివాస స్పోర్ట్స్ కాంప్లెక్స్ ను అభివృద్ధి చేస్తున్నమని తుడా చైర్మెన్ వెల్లడించారు.అనంతరం బ్యాడ్మింటన్ సింగల్, డబుల్,మిక్స్ విన్నర్స్ రన్నర్స్ కి బహుమతి ప్రధానం చేసి వారిని అభినందించారు.చివరగా ముఖ్య అతిథులను చిత్తూరు జిల్లా బ్యాట్మెంటన్ అసోసియేషన్ సభ్యులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో బ్యాట్మెంటన్ ఇంటర్నేషనల్ ప్లేయర్ కిడంబి నందగోపాల్, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కోడూరు బాలసుబ్రమణ్యం, దంపురి భాస్కర్ యాదవ్ క్రీడాకారులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.




## ఆగస్టు 12 బిజేపి కార్యక్రమాలను జయప్రదం చేయండి

### బిజేపి తిరుపతి జిల్లా అధ్యక్షులు సామంచి శ్రీనివాస్ పిలుపు



తిరుపతి జూలై 31/ఎల్లో సింగం

తిరుపతి నగరంలో ఆగస్టు 12వ తేది బిజేపి రాష్ట్ర నూతన అధ్యక్షులు మాధవ్ మొదటిసారిగా పాల్గొంట్టున్న బిజేపి కార్యక్రమాలను జయప్రదం చేయాలని భారతీయ జనతా పార్టీ తిరుపతి జిల్లా అధ్యక్షులు సామంచి శ్రీనివాస్ కోరారు. తిరుపతి నగరంలోని రాఘవేంద్ర నగర్లో నూతనంగా పునః ప్రారంభించిన తిరుపతి జిల్లా బిజేపి కార్యాలయాన్ని గురువారం టిటిడి పాలకమండలి సభ్యులు, బిజేపి రాష్ట్ర అధికార ప్రతినిధి భానుప్రకాష్ రెడ్డి, బిజేపి నాయకులు కోలా ఆనంద్ తదితరులతో కలిసి బిజేపి తిరుపతి జిల్లా అధ్యక్షులు సామంచి శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా సామంచి శ్రీనివాస్ మాట్లాడుతూ ఆగస్టు12వ తేది తిరుపతిలోని కచ్చపి ఆడిటోరియంలో జరిగే బిజేపి సారధ్యంసమావేశానికి అందరూ పాల్గొనాలన్నారు. బిజేపి పార్టీ బలోపేతానికి రాష్ట్ర వ్యాప్తంగా పర్యటిస్తున్న రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్ ముఖ్య అతిథిగా పాల్గొనే ఈ సమావేశంలో బిజేపి శ్రేణులను, నగరంలోని పెద్దలను కలుస్తారని, అదేవిధంగా ఆరోజు వాహనాల ర్యాలిగా కాకుండా పాదయాత్రగా విచ్చేసి కచ్చపి ఆడిటోరియంలో జరిగే సమావేశానికి బిజేపి శ్రేణులతో కలిసి రాష్ట్ర అధ్యక్షుడు పాల్గొంటారని తెలిపారు. ఈ సందర్భంగా ఆగస్టు 12 జరిగే కార్యక్రమాల పోస్టర్ ను బిజేపి నాయకులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బిజేపి నాయకులు మునిసుబ్రమణ్యం, పొనగంటి భాస్కర్, నవీన్ కుమార్ రెడ్డి, భాలాజి, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## మూడవసారి ఏకగ్రీవంగా సిపిఐ జిల్లా కార్యదర్శిగా ఎన్నికైన సాబీర్ పాషా



భద్రాద్రి కొత్తగూడెం జూలై 31(ఎల్లో సింగం ప్రతినిధి:

భద్రాద్రి కొత్తగూడెం శుభాకాంక్షలు తెలిపిన డాక్టర్ ఖలీల్ మరియు డాక్టర్ ఖాదర్ ఈ యొక్క కార్యక్రమంలో షేక్ వసీం రాష్ట్ర మైనార్టీ నాయకులు నయీమ్ ఖురేషి నవ భూమి జర్నలిస్ట్ ఎంఏ వహాబ్ . తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ షాపులో 15వ తేదీ వరకు సరుకులు పంపిణీ చేయాలి

### జిల్లా రెవెన్యూ అధికారికి సిపిఎం వినతి



తిరుపతి జూలై 31/ఎల్లో సింగం

ప్రభుత్వం ప్రకటించిన విధంగా ప్రతి రేషన్ షాపుల్లో ప్రతి నెల ఒకటో తేదీ నుండి 15వ తేదీ వరకు సరుకులు పంపిణీ చేయాలని కోరుతూ నేడు తిరుపతి జిల్లా రెవెన్యూ అధికారికి సిపిఎం నేతల బృందం వినతిపత్రం సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు మాట్లాడుతూ జిల్లాలో రేషన్ షాపుల్లో వారం రోజుల లోపే డీలర్లు సరుకులు పంపిణీ చేస్తున్నారని, ఆ తర్వాత వెళ్ళిన కార్డుదారులకి బియ్యము లేవని చెప్తున్నారని తెలిపారు. నిజమైన కార్డుదారులకు ప్రతినెల బియ్యం అందక అవస్థలు పడుతున్నారని పేర్కొన్నారు. రేషన్ షాపుల్లో అధికారులు పర్యవేక్షణ లేకపోవడం వల్ల రేషన్ బియ్యం పక్కదారి పడుతున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి నెల 15వ తేదీ వరకు రేషన్ షాపులు తెలిసి ఉంచాలని అన్నారు. వెంటనే జిల్లా రెవెన్యూ అధికారి డీఎస్ఓ గారిని పిలిపించి చౌక దుకాణాల్లో 15వ తేదీ వరకు రేషన్ సరుకులు పంపిణీచేసే విధంగా తగు చర్యలు తీసుకోవాలని, ప్రతి రేషన్ కార్డుదారుడికి రేషన్ అందే విధంగా చూడాలని, రేషన్ షాప్ లో తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు. వినతిపత్రం సమర్పించిన వారిలో సిపిఎం నేతలు టి సుబ్రమణ్యం, పి హేమలత ఉన్నారువందవాసి నాగరాజు సిపిఎం జిల్లా కార్యదర్శి

## సచివాలయ బదిలీ ఉద్యోగులకు సత్కారం

బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి....




బొబ్బిలిమండలం జగన్నాధ పురం గ్రామ సచివా లయంలో బదిలీపై వెళ్లిన సచివాలయ సిబ్బందికి గ్రామ ప్రజలు మరియు ప్రజా ప్రతినిధులు కలిసిఘనంగా సత్కరించారు. ఈ కార్యక్ర మానికి గ్రామ సర్పంచ్ బొద్దల పద్మ సత్యనారాయణ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్ర మానికి బొబ్బిలి ఎంపీడీవో పి.రవికుమార్, డిప్యూటీ ఎంపీడీవో అల్లు. భాస్కరరావు ,ఏవో అప్పారా వు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా. గ్రామ సర్పంచ్ బొద్దల పద్మ సత్యనారాయణ మాట్లాడుతూ గత ఐదు సంవ త్సరాలుగా గ్రామ సచివాలయంలో విధులు నిర్వహిం చిన సిబ్బంది గ్రామ ప్రజలతో సమానమైన అనుబంధాన్ని ఏర్పరుచుకుని బాధ్యతాయుతంగా మరియు నిబద్ధతతో సేవ లు అందించారని అన్నారు.సచివాలయంలో విధులు నిర్వహిం చిన సిబ్బంది గ్రామ ప్రజలతో సమానమైన అనుబంధాన్ని ఏర్పరుచుకుని బాధ్యతాయుతంగా మరియు నిబద్ధతతో సేవ లు అందించారని అన్నారు. సంక్షేమ పథకాల అమలు, ప్రజల అవసరాల తీర్చడంలో వారు చూపిన చొరవ గ్రామ అభివృద్ధి లో గణనీయంగా నిలిచిందని కొనియాడారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథు లు మాట్లాడుతూ బదిలీపై వెళ్లుతు న్న సిబ్బంది కేవ లం ఉద్యోగులు మాత్రమే కాక, గ్రామానికి బంధు వుల్లా పనిచేశా రు.వారి సేవలు చిరస్థాయిగా గుర్తుండేలా ఉంటాయని ప్రశంసించారు.కొత్తగా బాధ్యత లు స్వీకరించిన సిబ్బందికి గ్రామ పెద్దలు, ప్రజా ప్రతి నిధులు హార్దిక స్వాగతం పలికా రు.ఇక్కడి పని సంస్కృతి ప్రజల తో అనుబంధాన్ని కలిగించేదిగా ఉండి, విధులను కొనసాగించాలన్నదే మా ఆకాంక్ష అని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యు లు రౌతు తిరుప తిరావు,కృష్ణాపు రం సర్పంచ్ గంట సింహాచలం,పం చాయతీ కార్యద ర్శులు సింహాచ లం,రవి, మాజీ సర్పంచ్ కనిమె రకల రమణమూ ర్తి, సూర్యనారా యణ,చుక్క సిం హాచలం, ఉరిటి శంకరరావు, తెం టు.స్వామినాయుడు,తెంటు. రాంబాబు, వీఆర్వో గాడి సత్యన్నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# సామాన్యులకు పెనుభారంగా మారబోతున్న విద్యుత్ స్మార్ట్ మీటర్లను వ్యతిరేకించండి

**- విద్యుత్ స్మార్ట్ మీటర్ల విషయంలో మంత్రి మాట కూడా లెక్క చేయని అధికారుల తీరు సరైంది కాదు వామపక్షాల డిమాండ్.**

**-నేడు సుందరయ్య నగర్‌లో సంతకాల సేకరణ**



తిరుపతి జూలై 31/ఎల్లో సింగం

స్మార్ట్ మీటర్ల పేరుతో ప్రజలను దోచుకోవడానికి ప్రభుత్వాలు కోరుకుంటున్నాయని. ఆదాని కంపెనీ రాష్ట్రంలోని రెండు కోట్ల మంది వినియోగదారులకు పాత మీటర్లు తొలగించి కొత్త స్మార్ట్ మీటర్లు బిగిస్తున్నదని దీనికి వ్యతిరేకంగా గత రెండు నెలలుగా వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన చేపట్టడం జరుగుతుందని అందులో భాగంగా ఈరోజు ఉదయం సుందరయ్య నగర్ లో స్మార్ట్ మీటర్లు వ్యతిరేకిస్తూ ప్రజల చేత సంతకాల సేకరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిపిఎం జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు, సిపిఐ కార్యవర్గ సభ్యులు ఎన్డీ రవి, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ నగర కార్యదర్శి పి వెంకటరత్నం కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో రాష్ట్ర మంత్రి గారిది ఒక మాట అధికారుల మాటలు ఒక రకంగా ఉన్నాయని అదాని కంపెనీ స్మార్ట్ మీటర్లను దొంగల మాదిరిగా ఇళ్లల్లో ఎవరూ లేనప్పుడు వచ్చి మీటర్లు బిగిస్తున్నారని అన్నారు. ప్రజల అంగీకారం ఆమోదం లేనిదే మీటర్లను అమర్చవద్దని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఈనెల 28వ తేదీ విశాఖపట్నంలో విద్యుత్ అధికారులను ఆదేశించిన, జూలై 29వ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విద్యానంద్ మాత్రం స్మార్ట్ మీటర్ల ఏర్పాటు త్వరగా పూర్తి కావాలని అధికారులను ఆదేశించడం అంటే మంత్రి మాటను ఏమాత్రం లెక్క చేయడం లేదని అనుకోవాలి అని అన్నారు. మంత్రి వద్దంటుంటే ఉన్నతాధికారులు మాత్రం పూర్తి చేయాలంటున్నారు. సందట్లో సడే మియా అన్నట్టు అదాని సిబ్బంది యజమానులకు ఇళ్లల్లోకి వచ్చి మీటర్లను బిగించి వెళుతున్నారు. ఎవరైనా ప్రజలు అడ్డుపడితే బిగించవద్దు అని చెబుతుంటే వారి మాటలు లెక్కచేయకుండా మీరు విద్యుత్ అధికారులతో మాట్లాడకండి అని ఆదాని సిబ్బంది ప్రజలను భయపెడుతున్నారని అన్నారు. స్మార్ట్ మీటర్ అంటే మీటరు మార్పు మాత్రమే కాదు విధానం మార్పు విద్యుత్ పంపిణీ ప్రైవేటీకరణకు కార్పొరేట్లకు కట్టబెట్టడానికి చేస్తున్న కుట్రలో ఇది ఒక అడుగు సెల్ఫోన్ తరహాలో ఇక ముందుగా డబ్బులు చెల్లించి కరెంటు కూడా రీఛార్జ్ చేయించుకోవాల్సి ఉంటుందని అన్నారు. ఈ పద్ధతి వలన బడా కంపెనీలు దేశంలో 23 లక్షల కోట్లు అడ్వాన్స్ రూపంలో జనము నుండి డబ్బులు గుంజుతారని అన్నారు. రాబోయే రోజుల్లో సామాన్యుడు కరెంటు బిల్లు చెల్లించలేక చీకటిలోనే మగ్గే పరిస్థితికి ప్రభుత్వాలు తీసుకొస్తున్నాయని ఆ పరిస్థితికి రాకూడదు అంటే స్మార్ట్ మీటర్లను ప్రతి ఒక్కరూ వ్యతిరేకించాలని స్మార్ట్ మీటర్ల వ్యతిరేకంగా జరిగేటటువంటి ఉద్యమంలో ప్రతి ఒక్కరూ పాల్గొవాలని వామపక్ష పార్టీలు పిలిపిస్తున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు టి సుబ్రమణ్యం, కే వేణుగోపాల్, పి సాయి లక్ష్మి, పి హేమలత, పి బుజ్జి, పి చిన్న, ఎం నరేంద్ర, ఎం జయంతి, రామకృష్ణ, యూశుభ, లోకేష్, సురేష్, అజయ్, సిపిఐ నాయకులు శివ, ప్రమీల సిపిఐ ఎంఎల్ నూర్ డెమోక్రసీ నాయకులు లోకేష్, అరుణ తదితరులు పాల్గొన్నారు కే వేణుగోపాల్ సిపిఎం నగర కార్యదర్శి

---

### రంగస్థల కళాకారుల ఆధ్వర్యంలో

## సుపరిపాలన లో తొలి అడుగు కార్యక్రమం




ప్రభుత్వం అంధికారంలోకి వచ్చి సంవత్సరం,పూర్తి చేసుకున్న సందర్భంగా కర్నూల్ నగరం,లోని మద్దూర్ నగర్ తెలుగు తోట నందు,రంగస్థల కళాకారుల ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ సాంస్కృతిక విభాగం జిల్లా అధ్యక్షుడు పి హనుమంతరావు చౌదరి ఆధ్వర్యంలో,తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, గౌరవ ముఖ్యమంత్రి వర్యులు, పెద్దలు శ్రీ. నారా చంద్రబాబు నాయుడు గారి ఆదేశాల మేరకు, టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి గౌరవ మంత్రివర్యులు పెద్దలు శ్రీ. నారా లోకేష్ గారు ,రాష్ట్ర పార్టీ అధ్యక్షులు పెద్దలు గౌ శ్రీ. పల్ల శ్రీనివాస్ గారు, గౌరవ మంత్రివర్యులు పెద్దలు శ్రీ.%ు+% భరత్ గారు,మరియు కర్నూలుజిల్లా అధ్యక్షులు పెద్దలు గౌ శ్రీ.%ూ%. తిక్కరెడ్డి గారి ఆదేశాల మేరకు ఈరోజు, రంగస్థల కళాకారుల ఆధ్వర్యంలో, కళాకారుల, సమస్యలను తెలుసుకుంటూ,ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలను చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను కళాకారులకు వివరిస్తూ సుపరిపాలన లో తొలి అడుగు కార్యక్రమం,చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా కర్నూలు జిల్లా సాంస్కృతిక విభాగం అధ్యక్షులు హనుమంతరావు చౌదరి , మాట్లాడుతూ కీర్తిశేషులు నందమూరి తారక రామారావు గారు స్థాపించిన తెలుగుదేశం పార్టీలో రంగస్థల కళాకారులకు ఎంతో గుర్తింపు గౌరవం ఉందని రంగస్థల కళాకారులు తెలుగుదేశం పార్టీకి ఎప్పుడు రుణపడి ఉంటారని తెలుగుదేశం పార్టీ ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలను ముఖ్యమంత్రి గారి,అనుమతితో ప్రజల్లోకి వెళ్లి ప్రచారం చేయడానికి ఎప్పుడూ ముందుంటారని ప్రభుత్వం ప్రవేశపెట్టే ఏ పథకాన్ని అయినా ప్రజల్లోకి తీసుకెళ్లి వివరంగా ప్రచారం నిర్వహిస్తామని కళాకారులందరూ ఐకమత్యంగా ముక్తకంఠంగా అందరూ తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో రంగస్థలం కళాకారులు నంది అవార్డు గ్రహీత దస్తగిరి, డిఎన్వి సుబ్బయ్య ,వెంకటేశ్వర్లు రుక్మాంగద రెడ్డి, షేక్షావలి, లక్ష్మారెడ్డి, పెద్దయ్య, పుల్లయ్య, సాంస్కృతిక విభాగం ఆర్గనైజర్ సెక్రెటరీ లక్ష్మీ పద్మా చౌదరి,పాల్గొన్నారు,ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుగారి పరిపాలనకు మద్దతు తెలియజేసినరంగస్థలం కళాకారులు

---

## మెప్మా జిల్లా కార్యాలయాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే





బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి:

పార్వతీపురం మన్యం జిల్లా పార్వతీపురం పట్టణంలో నూతన హంగులతో సుందరీకరించిన మెప్మా జిల్లా కార్యాలయాన్ని ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర గురువారం ప్రారంభించారు. సుందరంగా తీర్చి దిద్దిన మెప్మా కార్యాలయాన్ని రిబ్బను తో కత్తిరించి ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర ప్రారంభించారు. ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర అధికారులు సిబ్బందితో మాట్లాడి సంస్థ కార్యకలాపాల గురించి అడిగి తెలుసుకున్నారు. పట్టణ పేద ప్రజలకు సహాయ సహకారాలు అందించడంలో మెప్మా ఆర్పీలు కీలకపాత్ర పోషించాలని సూచించారు. అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు తాను ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటానని ఏ సమయంలోనైనా తనను కలవవచ్చునని ఆర్పీలకు సూచించారు. ఇటీవల ప్రభుత్వం ఆర్పీల పదవీకాలంపై మంచి నిర్ణయం తీసుకుందని, ఉద్యోగుల పట్ల ప్రభుత్వ సానుకూల దృక్పథానికి ఇది నిదర్శమని పేర్కొన్నారు. ఇటీవల ప్రభుత్వం ఆర్పీల పదవీకాలంపై మంచి నిర్ణయం తీసుకుందని, ఉద్యోగుల పట్ల ప్రభుత్వ సానుకూల దృక్పథానికి ఇది నిదర్శమని పేర్కొన్నారు. ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో ఆర్పీలు కీలక పాత్ర పోషించాలని సూచించారు. ఆర్పీలు కూడా ప్రభుత్వంలో భాగస్వాములేనని, బాధ్యతాయుతంగా వ్యవహరించి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర ఆర్పీలకు సూచించారు...

---

## ఉద్యోగ విరమణ సత్కారం




బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి....

బొబ్బిలి మండల విద్యాశాఖాధికారిగా సుదీర్ఘ కాలం గా పనిచేసి పదవీ విరమణ పొందిన చల్ల లక్ష్మణరావు దంపతులను ఉపాధ్యాయ సం ఘాల ఆధ్వర్యం లో మండల విద్యా వనరుల కేంద్రంలో గురువారం ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయనను ఉపాధ్యాయులు, సంఘాల నాయకులు దుస్సాలువాలతో సత్కరించి పదవీ విరమణ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ నేపథ్యంలో ఏపీటీఎఫ్ రాష్ట్ర అకడమిక్ కన్వీన ర్ జె సి రాజు మాట్లాడుతూ మండల విద్యా శాఖాధికారిగా ఆయన చేసిన సేవలు పూడ్చలేని వని అవి చిరస్మర ణీయంగా ఉపా ధ్యాయుల హృద యాల్లో నిలిచిపో తాయని,వారి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల శాఖ అధ్యక్షులు ప్రవీణ్ కుమార్, మోసెస్, శివ, మహేష్, రామారావు, కృష్ణదాస్,అర్ ఎన్ రాజు,చిన్నా రావు, చెంచు నాయుడు ఏపీటీఎఫ్, యూటీఎఫ్, ఎస్టీయూ తదితర శ్రేణులు పాల్గొన్నారు...

# మహిళలను కించపరిచే వ్యక్తులను పరామర్శిస్తూ ఏం సందేశం ఇస్తున్నారు జగన్?

**- జగన్మోహన్ రెడ్డి సైంధవుడిలా రాష్టాభివృద్ధిని అడ్డుకుంటుంటే అనిల్, ప్రసన్న నెల్లూరు జిల్లా పాలిట సైంధవులయ్యారు.**

**- తల్లిని. చెల్లిని వేధించడం వైసిపి సంస్కృతిలో భాగం.**

**- జగన్మోహన్ రెడ్డి జైలు యాత్రలు చూసి ప్రజలు అస్యహించుకుంటున్నారు**

**- తప్పు చేసిన వాళ్లను సమర్ధించడం నాయకుడి లక్షణం కాదు**

**- ప్రసన్నను పరామర్శించి జగన్ తన స్థాయి దిగజార్చుకున్నారు.**

**- చంద్రబాబు నాయుడు సంక్షేమ పాలనకు ఆకర్షితులై వైసిపి నేతలు టిడిపి వైపు క్యూ కడుతున్నారు**

**- కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి**

కోవూరు, ఎల్లో సింగం ప్రతినిధి..

ప్రసన్న లాంటి విలువలు లేని నాయకులను సమర్థిస్తున్న జగన్మోహన్ మోహన్ రెడ్డి తీరు చూస్తుంటే మరో 30 ఏళ్ళ పాటు వైసిపి అధికారం లోనికి వచ్చే అవకాశమే లేదన్నారు కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి గారు. నెల్లూరు నగరం మాగుంట లే ఔట్ లోని ఆమె నివాసంలో ఆమె మీడియాతో మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్రెడ్డి పై నిప్పులు చెరిగారు. ఎవరో రాసిచ్చిన స్క్రిప్ట్ చదివి నిజాయతీగా వ్యాపారాలు చేసే ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి గారిని విమర్శిస్తావా అంటూ సూటిగా ప్రశ్నించారు. మహిళలను కించపరుస్తూ సంస్కార రహిత వాఖ్యలు చేసిన ప్రసన్నలాంటి వారిని పరామర్శించి సమాజానికి ఏం సందేశమిస్తున్నారని ఆగ్రహావేశాలు వ్యక్తం చేశారు. తీర్థయాత్రలు చూసాం, జైత్రయాత్రలు, విజయయాత్రలు చూసాం, దండయాత్రలు, ఓదార్పు యాత్రలు లాంటివి కూడా చూసాం ఈ జైలు యాత్రాలేంటని ఆమె జగన్ పై ఛలోక్తులు విసిరారు. వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి గారి గురించి తెలిసి కూడా ఎవరో రాసిచ్చిన స్క్రిప్ట్ చదివి విపిఆర్ గారిని విమర్శించడం భావ్యమా అంటూ నిలదీశారు. శాంతి భద్రతలు కాపాడే పోలీసులను అనవసరంగా ఆడి పోసుకుంటున్నారని కుటుంబాలకు దూరంగా నిద్రాహారాలు విధులు నిర్వహించే పోలీసుల పట్ల ఆమె సానుభూతి ప్రకటించారు. అనిల్, ప్రసన్న లాంటి అచ్చోసిన ఆంబోతుల వల్లే జిల్లాలో వైసిపి తుడిచి పెట్టుకుపోయిందన్నారు. ప్రజలు ఛీ కొట్టి 11 సీట్లకు పరిమితం చేసినా వైసిపి నేతల బుద్ధి మారడం లేదన్నారు. మహిళల పట్ల కనీస మర్యాద



పాటించని ప్రసన్న లాంటి వారి వల్ల మహిళలు రాజకీయాలలోకి రావాలంటేనే భయపడే పరిస్థితులు వచ్చాయన్నారు. గత ఐదేళ్లలో జగన్మోహన్ రెడ్డి పాలనలో జరిగిన విధ్వంసాన్ని సరి చేసుకుంటూ ఎంతో కష్టపడి సిఎం చంద్రబాబు నాయుడు, మంత్రి లోకేష్ గార్లు కృషి చేస్తుంటే వైసిపి నేతలు పారిశ్రామిక వేత్తలను భయ భ్రాంతులకు గురి చేస్తున్నారని ధ్వజమెత్తారు. ఆంధ్రప్రదేశ్ రాష్టాభివృద్ధికి జగన్మోహన్ రెడ్డి సైంధవుడిలా అడ్డుపడుతుంటే నెల్లూరు జిల్లా పాలిట అనిల్, ప్రసన్న సైంధవుల్లా మారారని వైసిపి నేతలపై నిప్పులు చెరిగారు. ప్రసన్నను ఉద్దేశించి ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి గారు మాట్లాడుతూ మీ తల్లో, చెల్లో , ఆవిడో రాజకీయాల్లోకొచ్చి వాళ్లపై ప్రత్యర్ధులు నీలా నోరుపారేసుకుంటే నూ ఊరుకుంటావా అంటూ తన ఆవేదన వెళ్లగక్కారు.

# దేశానికే మార్గదర్శిగా చంద్రబాబు

**-అన్నదాతా సుఖీభవ, ఉచిత బస్సుప్రయాణం అమలుతో కొత్త శకం ప్రారంభం**

**-చంద్రబాబు నాయకత్వంలో బలమైన ప్రజాపాలన -అభివృద్ధికి వేగం**

**-పెట్టుబడుల ప్రవాహానికి తెరలేపిన సింగపూర్ పర్యటన**

**-యువత అభివృద్ధి జగన్‌కి ఇష్టం లేదు" - ప్రత్తిపాటి ఘాటుగా**

**-జగన్ వాగ్దానాలన్నీ మోసమే - వాలంటీర్లే నష్టపోయారు**

**-అభివృద్ధి పనుల పునఃప్రారంభం - ప్రజలతో నేరుగా మమేకం**

**-పింఛన్, తల్లికి వందనం వంటి పథకాల అమలులో పూర్తి నిఖార్సు**

**-ఇంటింటికీ తెలుగుదేశం"లో భాగంగా ప్రజల మధ్యకి ప్రత్తిపాటి**

**-అసంపూర్తి అభివృద్ధి పనులపై అధికారులకు స్పష్టమైన ఆదేశాలు**

రైతులకు అన్నదాతా సుఖీభవ, మహిళలకు ఉచిత బస్సుప్రయాణం హామీల అమలుతో కూటమిప్రభుత్వ ప్రజారంజక పాలనలో నూతన శకం మొదలైందని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. ఎన్నికల సమయంలో ప్రజలకిచ్చిన ప్రతి హామీని తూచా తప్పకుండా నెరవేర్చడంలో చంద్రబాబు దేశానికే ఆదర్శంగా నిలిచారన్న ప్రత్తిపాటి.. వైసీపీప్రభుత్వంలా అబద్ధపు వాగ్ధానాలతో ప్రజల్ని మోసగించలేదన్నారు.

సుపరిపాలనలో తొలి అడుగు : ఇంటింటికీ తెలుగుదేశంలో భాగంగా ప్రత్తిపాటి గురువారం పట్టణంలోని 33 వార్డులో పర్యటించి ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. వార్డుల్లో చేపట్టిన అభివృద్ధి పనులు ప్రారంభించిన అనంతరం ప్రత్తిపాటి మాట్లాడారు. పెట్టుబడులు, పరిశ్రమలతో యువత జీవితాలు బాగుపడటాన్ని జగన్ భరించలేకపోతున్నాడుచంద్రబాబు నాయకత్వంలో మంత్రులు బృందం చేపట్టిన సింగపూర్ పర్యటన విజయవంతమైందన్న ప్రత్తిపాటి.. అక్కడి ప్రభుత్వం, ప్రముఖ కంపెనీలు, బడా పారిశ్రామిక వేత్తలు రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడానికి సుముఖత వ్యక్తంచేశారన్నారు. చంద్రబాబు కృషి ఫలించి రాష్ట్రానికి పెట్టుబడులు వచ్చి, యువతకు ఉద్యోగ,..ఉపాధి అవకాశాలు లభించడాన్ని జగన్ భరించలేకపోతున్నారని ప్రత్తిపాటి తెలిపారు. తన హాయాంలో జాబ్ క్యాలెండర్, డీఎస్సీ నిర్వహణ అని చెప్పి యువతను మోసగించిన జగన్, చివరకు తన పార్టీ వారినే తన దోపిడీ రాజకీయాలకు వాడుకొని వదిలేశాడన్నారు. వాలంటీర్ వ్యవస్థకు చట్టబద్ధత లేకుండా చేసిన జగన్ చర్యతో



2లక్షల పైచిలుకు వైసీపీ కార్యకర్తలే తీవ్రంగా నష్టపోయారని ప్రత్తిపాటి చెప్పారు. పట్టణంలోని వార్డుల్లో అసంపూర్తిగా ఉన్న అభివృద్ధి పనుల్ని త్వరితగతిన పూర్తిచేయాలని ప్రత్తిపాటి అధికారుల్ని ఆదేశించారు. కొత్త పింఛన్లు మంజూరయ్యే సమయానికి అర్హులను గుర్తించాలని, తల్లికి వందనం సాయం కూడా అందేలా చూడాలన్నారు.తల్లికి వందనం సాయం కూడా అందేలా చూడాలన్నారు.ఈ కార్యక్రమంలో సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు గారు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ కరీముల్లా గారు, వైస్ చైర్మన్ పిల్లి కోటేశ్వరరావు గారు, రాష్ట్ర నాయకులు ఇనగంటి జగదీష్ గారు, పట్టణ అధ్యక్షులు పఠాన్ సమద్ ఖాన్ గారు, పట్టణ ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవిగారు, పంగులూరి వెంగళ రాయుడు గారు, మున్సిపల్ డి.ఈ రహీం గారు,క్లస్టర్ ఇంచార్జిలు,యూనిట్ ఇన్చార్జులు, కౌన్సిలర్లు,వార్డు నాయకులు, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం చంద్రబాబు సభకు భారీగా తరలి రావాలని నేతల పిలుపు

**సీఎం సభ ఏర్పాట్లను పరిశీలించి సమీక్షించిన గౌరవ మంత్రి డోల, జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సరియా, టిడిపి ఇన్చార్జి గొట్టిపాటి లక్ష్మి లలిత్ సాగర్ లు.**

ఆగస్టు 2వ తేదీ దర్శి నియోజకవర్గం తూర్పు వీరాయపాలెం గ్రామంలో జరిగే అన్నదాత సుఖీభవ పథకం ద్వారా రైతులకు నగదు విడుదల కార్యక్రమంలో గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు గారు పాల్గొంటున్న విషయం తెలిసిందే. ఇందుకు సంబంధించిన సభ వేదిక ఏర్పాట్లు, రైతుల సమీకరణలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా చూసేందుకు అధికారులతో సాంఘిక సంక్షేమ శాఖ మాత్యులు గౌరవనీయులు డోలా బాల వీరాంజనేయ స్వామి, జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా, టిడిపి దర్శి ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి, యువ నేత కడియాల లలిత్ సాగర్, మాజీ శాసనసభ్యులు నారపు శెట్టి పాపారావు, ఏఎంసీ చైర్మన్ దారం నాగవేణి సుబ్బారావు, మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, నియోజకవర్గంలో సమీక్షలు నిర్వహించారు. గురువారం ఉదయం వీరాయపాలెం గ్రామం లో ముఖ్యమంత్రి పర్యటనకు అవసరమైన అన్ని ఏర్పాట్లను ఎక్కడ ఎలాంటి ఇబ్బందులు లేకుండా అధికార యంత్రాంగం సమన్వయంతో యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని కోరారు. అదేవిధంగా కూటమి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున రైతులు లబ్ధిదారులు ప్రజలు హాజరై సీఎం సభను



జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

## విద్యార్ధులకు నూతన సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన శిక్షణ

విజయవాడ, ఎల్లో సింగం ప్రతినిధి..

నిరుద్యోగ యువతకు ఉద్యోగం కల్పించాలనే ఉద్దేశ్యంతో ఆంధ్రప్రదేశ్ ఉపాధి మరియు శిక్షణ శాఖ వారు విజయవాడలో ఉన్న ఉపాధి కార్యాలయం నందు గల నైపుణ్య కేంద్రం నందు 10వ తరగతి, మరియూ 10+2 మరియూ ఏదైన డిగ్రీ/డిప్లామా అర్హత కలిగిన అభ్యర్థులకు కస్టమర్ కేర్ ఎగ్జిక్యూటివ్ కోర్సు నందు 2 నెలల పాటు ఉచిత శిక్షణ ఇవ్వబడును.ఈ కోర్సునకు ఎంపికైన విద్యార్ధులకు నూతన సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన శిక్షణ కల్పించబడును. శిక్షణ కోరకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు %ఛీ=% జిల్లా ఉపాధి అధికారి, విజయవాడ శ్రీ సి మధుభూషణరావు గారు మరియు డిస్ట్రిక్ట్ స్కిల్ డెవలప్మెంట్ ఆఫీసర్, శ్రీ ఎస్ శ్రీనివాసరావు గారు తెలియజేసారు.శిక్షణ అనంతరము ప్రముఖ సంస్థలయందు ఉద్యోగములు కల్పించబడతాయని తెలియజేస్తున్నారు. కావున ఆసక్తి కలిగిన డిస్ట్రిక్ట్ స్కిల్ డెవలప్మెంట్ ఆఫీసర్, శ్రీ ఎస్ శ్రీనివాసరావు గారు తెలియజేసారు.శిక్షణ అనంతరము ప్రముఖ సంస్థలయందు ఉద్యోగములు కల్పించబడతాయని తెలియజేస్తున్నారు. కావున ఆసక్తి కలిగిన నిరుద్యోగ యువత 14-08-2025 లోపుగా నమోదు చేసుకోవలసిందిగా మరియు కోర్సు పూర్తి చేసిన అభ్యర్ధులకు సర్టిఫికెట్ అందజేస్తామని చెప్పారు. ఇందు నిమితం అభ్యర్థులు వారి యొక్క ఒరిజినల్ సర్టిఫికెట్లు, ఆధార్ కార్డ్ ఫోన్ నంబర్ తో జిల్లా ఉపాధి కార్యాలయం విజయవాడ నందు ఉదయం 10 గంటలనుండి సాయంత్రం 5 గంటల వరకు సంప్రదించవచ్చును.

YELLOW SINGAM (VEERAMACHINENI BROADCASTING PRIVATE LIMITED) CHIEF EDITOR: VEERAMACHINENI SURYA CHOWDARY ADDRESS :40-9-99, Ramakrupa complex, Sai Nagar, Benz Circle, Vijayawada, Andhrapradesh, Pin: 520010 CELL: 9949093032 Email: yellowsingamcbn@gmail.com Website: www.yellowsingam.in